



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గుంటూరు పల్నాడు

ఆదివారం 22 ఫిబ్రవరి 2026 - పేజీలు 10


## పల్నాడు జిల్లాలో సీఎం పర్యటన





**వినుకొండ మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా వినుకొండలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం పర్యటించారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛరథాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ప్రజావేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. మాట్లాడుతూ పల్నాడు జిల్లా వినుకొండలో

3 లో



## ప్రజల సమస్యలు తీర్చడమే ఎమ్మెల్యే ప్రధాన లక్ష్యం

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నర్సరావుపేట సభ్యులు కార్యాలయం నందు శనివారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దాదాపు నియోజకవర్గ లోనే ఉన్నటువంటి వివిధ సమస్యలతో వచ్చినటువంటి ప్రజానీకం నేరుగా శాసనసభ్యులు ని కలిసి వారి యొక్క సమస్య లను విన్నవించడం జరిగింది. సమస్యను విన్న శాసన సభ్యులు అధికారులకి ఫోన్ ద్వారా మాట్లాడటం, సంబంధిత గ్రామ నాయ కులతో వారి యొక్క సమస్యను తరిగతిన పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది. నియోజకవర్గం నుంచి అర్జీలు 55 వరకు రావడం జరిగింది. వాటన్నిటిని పిజిఆర్స్ ద్వారా ఆన్లైన్ చేసి సంబంధిత అధికారు లకి ఫార్వర్డ్ చేయడం జరిగింది. ప్రజలకు నిత్యం అందు బాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరిస్తున్న శాసనసభ్యులను ప్రతి ఒక్కరు ధన్యవాదాలు తెలియజేశారు.

## గుంటూరు జిల్లా జైలును సందర్శించిన జిల్లా కమిటీ

### ఖైదీలతో ముఖాముఖి మాట్లాడన కలెక్టర్



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ బి. సాయి కల్యాణ్ చక్రవర్తి, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా లతో కూడిన జిల్లా కమిటీ శనివారం జిల్లా జైలును సందర్శించింది. పురుషులు, మహిళల వార్డులను పరిశీలించారు. జైలులో ఉన్న ఖైదీలతో ముఖాముఖి మాట్లాడి వారికి అందుతున్న వసతి

3 లో



## హెల్త్ సెంటర్ పరిశీలించిన సీఎం చంద్రబాబు నాయుడు

**వినుకొండ మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర పర్యటనలో భాగంగా పల్నాడు జిల్లా, వినుకొండలో పర్యటించారు. వినుకొండ పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు వెళ్లి రోగులతో కాసేపు మాట్లాడారు. ఆసుపత్రిలో కాన్పు అయిన నాగేశ్వరి, నేత్రావతి అనే బాలింతల వద్దకు వెళ్లారు. వారికి జన్మించిన నవజాత శిశువులను ఆప్యాయంగా ఎత్తుకుని ముద్దాడారు. తల్లీబిడ్డల ఆరోగ్యం గురించి ఆరా తీశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, డాక్టర్లు, సిబ్బంది ప్రవర్తనపై ఇద్దరు బాలింతలు, వారి సహాయకుల్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో కలియ తిరిగి పరిసరాలను పరిశీలించారు.

## సిఎం చంద్రబాబు ను కలిసిన జంగా

### - టిటిడి వివాదం తర్వాత సిఎం ను కలవటం పై చర్చ



**దాచేపల్లి మేజర్ న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జంగా కృష్ణమూర్తి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలిశారు. శనివారం పల్నాడు జిల్లా వినుకొండ లో జరిగిన స్వర్ణాంధ్ర -స్వచ్ఛంధ్ర కార్యక్రమానికి హాజరైన చంద్రబాబు ను తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి కలవటం పై గురజాల నియోజకవర్గం లో చర్చ జరుగుతోంది. గత నెల లో తిరుమల లో గెస్ట్ హౌస్ కేటాయింపు అంశం లో జంగా కు వ్యతిరేకంగా ఒక ప్రముఖ దినపత్రిక లో కథనాలు రావడం పై తీవ్రంగా స్పందించిన జంగా ఆ మరుసటి రోజు మీడియా సమావేశం ఏర్పాటు చేసి తిరుమల తాను గెస్ట్ హౌస్ కేటాయింపు అంశం ఈనాటిది కాదని, తాను

3 లో

## గ్లోబల్ ఏఐ సమ్మిట్‌కు ఆర్.వి.ఆర్, జె.సి. విద్యార్థినులు

### - అభినందించిన సి.ఎం చంద్రబాబు

**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** ప్రపంచ దేశాలు మెచ్చే విధంగా ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఢిల్లీ వేదికగా ఈ నెల 16 నుండి నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక గ్లోబల్ ఏ.ఐ సమ్మిట్ లో పాల్గొన్న ఆర్.వి.ఆర్, జె.సి. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు పఠాన్ రాఫియా, ధూళిపాళ్ల నేహా ఈ ఏ.ఐ సమ్మిట్ కు హాజరైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను అభినందించారు. సమ్మిట్‌లో భాగంగా విద్యార్థినులు వివిధ సాంకేతిక సెమినార్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు సంబంధించిన ఎక్స్‌పోలు సందర్శించి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై విస్తృత అవగాహన పొందారు. ఐటి రంగంలోని ప్రముఖ సంస్థల నిపుణులు, టెక్నాలజీ దిగ్గజాలతో సమావేశమై భవిష్యత్ సాంకేతిక

3 లో



## ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ అమల కుమారి



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ మండలం చీకటీగల పాలెం గ్రామం లో ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.అమల కుమారి ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ధర్మారం బాజీ అనే రైతు 23 ఎకరాలలో కంది పంట వేసి అందులో అంతర పంటగా కొర్రలు సాగు చేయగా 126 క్వింటాలు దిగుబడి సాధించారు, ఇలాగే ప్రతి రైతు కూడా ప్రధాన పంటతో పాటుగా 5 రకాల అంతర పంటలు కూడా వేసుకోని అధిక దిగుబడులు సాధించాలని, అధికంగా రసాయన పురుగుమందులు వాడటం వలన భూమి సారం కోల్పోయి పంట దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని రైతులందరూ రసాయన రహిత ప్రకృతి వ్యవసాయాన్ని ప్రారంభించి, అధిక ఆదాయాన్ని పొందవచ్చని పిలుపునిచ్చారు. మండల ఎఫ్ఎమ్టి హనుమంతరావు, ఎంప్టీ తిరుపతిరావు, ప్రకాష్ రావు, రైతులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ నరసరావుపేటకు ప్రతి ఒక్కరు సహకరించాలి : ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినటువంటి ప్రతినెల మూడవ శనివారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం స్వర్ణాంధ్ర – స్వచ్ఛంధ్ర లో భాగంగా శనివారం జీరో వేస్ట్ గవర్నన్స్ (చెత్త రహిత సుపరిపాలన) ను నరసరావుపేట స్థానిక మోర్ సెంటర్ నందు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, పురపాలక సంఘ కమిషనర్ జి. రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటిని, ఇంటి పరిసర ప్రాంతాలను అదేవిధంగా సొసైటీను పరిశు భ్రంగా ఉంచే విధంగా పాటు పడాలని, ఒకసారి వాడి పడవేసే ప్లాస్టిక్ ను పూర్తిగా నిర్మూలించాలని, వర్తక, వాణిజ్య, వ్యాపార సంఘాలు తమ వద్ద వెలువడే చెత్తను తడి, పొడి చెత్తగా విభజించి కేవలం మున్సి పల్ వాహనాలకు మాత్రమే అందించలని, అలా కాకుండా బహిరంగ ప్రదేశంలో ఇష్టారాజ్యంగా వేస్తే మున్సిపల్ చట్ట నియమనిబంధనల మేరకు పెనాల్టీ విధించబడుతుందని తెలియజే శారు. కమీషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెత్తను తడి, పొడి చెత్తగా విభజించి, తడి చెత్తను ఇంటి వద్దనే ఎరువుగా మార్చే విధానా న్ని అవలంబించాలని, వర్తక, వాణిజ్య, వ్యాపారదారులు కూడా ఆన్ సైట్ కంపోస్టింగ్ విధానాన్ని అవలంబించాలని తెలియజే శారు. స్వచ్ఛ నరసరావుపేటకు ప్రతి ఒక్కరు తమ సహాయ సహకారాలు అందించలని కోరారు. ఈ కార్యక్ర మంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ పర్యావరణ కార్యదర్శులు, విద్యార్థిని విద్యార్థులు, ఎన్జీవోలు, సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.



## కోరం లేక వాయిదా పడిన సర్వసభ్య సమావేశం

**– ప్రశాంతంగా జరిగిన ఒకటవ స్థాయి సంఘ సమావేశం**
**– నిధులు లేకున్నా ముందస్తు అనుమతులు ఇస్తున్నారని ఆరోపణ**
**– అవినీతికి ఆస్కారం ఇవ్వొద్దన్న వైసిపి జడ్పీటీసీలు**



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజా పరిషత్ 2025–26 సంవత్సర సవరణ బడ్జెట్, 2026–27 సంవత్సరపు అంచనా బడ్జెట్ ఆమోదం కోసం శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, శాసనమండలి సభ్యులు చంద్రగిరి ఏసురత్నం, శాసన సభ్యులు డా. బూర్ల రామాంజనేయులు, నక్కా ఆనంద బాబు, జడ్పీ సీఈవో వి. జ్యోతి బసు, బాపట్ల జిల్లా ఇన్చార్జి డిఆర్వో లవన్న, డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్



భీమనేని వందనా దేవి, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఉమ్మడి గుంటూరు జిల్లాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా మాట్లాడుతూ సమగ్ర గ్రామీణ అభివృద్ధి లక్ష్యంతో జిల్లాలో కేంద్ర, రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యుల సూచనలతో జడ్పీటీసీలు, ఎంపీటీసీలను సమన్వయం చేసుకుంటూ నిధుల లభ్యతకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. 2025–26 ఆర్థిక సంవత్సరం లో 15వ ఆర్థిక సంఘం మొదటి విడతలో వచ్చిన నిధులు రూ. 8.50 కోట్లు, రెండవ విడత లో రూ.9 కోట్లను గ్రామాల్లో మంచినీరు, లింకు రోడ్డుల అభివృద్ధి ప్రాధాన్యత క్రమంలో కేటాయింటం జరిగిందన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో రిజిస్ట్రేషన్ సర్ చార్జి రూ.18 కోట్లు రావాల్సి ఉండగా, కోటి రూపాయలు మాత్రమే మంజూరు చేశారని, మిగతా నిధులు సత్వరమే మంజూరు చేయాలని రాష్ట్ర రెవెన్యూ మంత్రిని కోరుతూ లేఖ వ్రాయటం జరిగిందని తెలిపారు.



2025–26 విద్యా సంవత్సరంకు సాధారణ బడ్జెట్ నిధుల నుంచి ఉమ్మడి గుంటూరు జిల్లాలో రూ. 60 లక్షలతో పదవ తరగతి చదువుతున్న 32,276 మంది విద్యార్థులకు ఉచితంగా స్టడి మెటీరియల్, రూ.19 లక్షలతో 24,862 మంది విద్యార్థులకు స్టడీ అవర్స్ లో అల్పాహారం అందిస్తున్నామన్నారు. సమావేశంలో జిల్లా ప్రజా పరిషత్ 2025–26 సంవత్సర సవరణ బడ్జెట్ , 2026–27 సంవత్సరపు అంచనా బడ్జెట్ వివరాలను ప్రవేశపెట్టారు. దీనిపై జరిగిన చర్చలో బడ్జెట్ లో పనులకు నిధుల కేటాయింపు పై పలువురు జడ్పీటీసీలు తమ అభిప్రాయాలను తెలిపారు. బడ్జెట్ ఆమోదం కు అవసరమైన సభ్యుల కోరం లేనందున సమావేశం ను వాయిదా వేస్తున్నట్లు జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా ప్రకటించారు. బడ్జెట్ లేకపోయినా ముందస్తు అనుమతులు ఎలా ఇస్తారని జడ్పిటిసి ఓబుల్ రెడ్డి ప్రశ్నించారు. చేసిన వర్కులకు బిల్లులు ఎలా చెల్లిస్తారని ఆయన అన్నారు. బిల్లులు ఇస్తామని వర్కులు కేటాయిస్తామని దీని గురించి మాట్లాడదామని చైర్పర్సన్ ఎంత నచ్చచెప్పినప్పటికీ ఆయన వినలేదు. అనంతరం సమావేశం నుండి ఓబుల్ రెడ్డి వెళ్లిపోయారు. గతంలోనే గ్రామాల్లో మౌలిక సదుపాయాలకు అనుగుణంగా చేసిన తీర్మానాన్ని సభ్యులు గతంలోనే ఆమోదించమని తెలిపారు. మిగిలిన జడ్పిటిసి లు ఉన్నప్పటికీ కోరం లేకపోవడంతో సమావేశం వాయిదా పడింది.

### ప్రశాంతంగా ముగిసిన ఒకటవ స్థాయి సంఘ సమావేశం

తొలుత జరిగిన ఒకటవ స్థాయి సంఘ సమావేశం ప్రశాంతంగా ముగిసింది. గతంలో ఒకటవ స్థాయి సంఘ సమావేశం వాయిదా పడిన నేపధ్యంలో శనివారం తిరిగి నిర్వహించారు. అజెండాలోని 703వ అంశాన్ని మినహా మిగిలిన అంశాలను ఆమోదిస్తూ సమావేశం తీర్మానం చేసింది ఆ అంశం లోని గణపవరం క్వారీ భూములకు సంబంధించి రీ ఆక్షన్ నిర్వహించాలని సభ్యులు కోరడంతో అందుకు చైర్పర్సన్ ఆమోదించారు మిగిలిన అన్ని అంశాలను ఆమోదిస్తూ సమావేశం తీర్మానం చేశారు సమావేశంలో శాసనసభ్యుడు నక్క ఆనంద్ బాబు సీఈఓ జ్యోతిబసు పాల్ జడ్పిటిసిలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ చర్యలు సిగ్గుచేటు

**– బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాయితి ప్రదీప్**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షిస్తూ అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న ఇండియా ఎ. ఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 లో నిన్న యూత్ కాంగ్రెస్ చర్యలు కాంగ్రెస్ పార్టీ దిగజారుడుతనానికి నిదర్శనం అని, ఈ మతిలేని చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాయితి ప్రదీప్ తెలిపారు. ఇండియా ఏ. ఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 విజయవంతంగా జరుగుతున్న నేపథ్యంలో యూ. ఎన్ సెక్రటరీ జనరల్, పలు దేశాధినేతలు, అంతర్జాతీయ సంస్థల అధిపతులు పాలుపంచుకుంటున్న సమయంలో భారత దేశాన్ని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని అవమానించే విధంగా యూత్ కాంగ్రెస్ నాయకులు అమెరికా టారిఫ్ ల విషయంలో అబద్ధపు ప్రచారాలు చేస్తూ షర్ట్ లు లేకుండా ప్రచార ఆర్భాటం కోసం దేశ ప్రతిష్టను మంటగలిపే విధంగా వ్యవహరించారని ఈ ఘటనను, కాంగ్రెస్ పార్టీ వైఖరిని ఖండించారు. కాగా కాంగ్రెస్ పార్టీ జాతి వ్యతిరేక వైఖరిని నిరసిస్తూ ఆ పార్టీ జిల్లా కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న యువమోర్చా కార్యకర్తల పైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలీ, కాంగ్రెస్ కార్యకర్తలు రాళ్ల దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో పలువురు బి. జె. పి కార్యకర్తలు గాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బి. జె. వై. ఎం జిల్లా అధ్యక్షుడు యశ్వంత్, రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ శ్రీనివాస్, బి. జె. వై. ఎం జిల్లా పదాధికారులు ఎక్కాల సాయి, శశాంక్, గణ, ఆనంద్, బి. జె. పి జిల్లా ప్రధాన కార్యదర్శులు దేసు సత్యనారాయణ, తోట శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఈదర శ్రీనివాస రెడ్డి, పల్నాడు జిల్లా ఇన్చార్జి కొక్కెర శ్రీనివాస్, జిల్లా ఎస్. టి మోర్చా అధ్యక్షుడు శ్రీను నాయక్, మండల అధ్యక్షులు మొవ్వ సురేష్, కడియాల నందకిషోర్, లక్ష్మణ్ గౌడ్, ఎస్విఎన్ బాబు, రాజశేఖర్, యువ మోర్చా కార్యకర్తలు పాల్గొన్నారు.



## గుంటూరులో పీఎంజే జువెల్స్ గ్రాండ్ హాఫ్ శారీ వెడ్డింగ్స్ అండ్ సెలబ్రేషన్స్ ప్రదర్శన




**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** 1964లో స్థాపించబడిన వారసత్వ ఆభరణాల సంస్థ పీఎంజే జువెల్స్ గుంటూరులోని విద్యానగర్ రింగ్ రోడ్డులో గల వెల్కమ్ హోటల్ ఐటీసీలో మూడు రోజులు పాటు జరిగే అతిపెద్ద ఆభరణాల ప్రదర్శన శనివారం విజయవంతంగా ప్రారంభించింది. పీఎంజే జువెల్స్ రాష్ట్ర బిజినెస్హెడ్ హైదర్ అలీ, గుంటూరు స్టోర్ మేనేజర్ మహేష్ కృష్ణ చైతన్య, సంస్థ ముఖ్య కస్టమర్లతో కలిసి సితార హాఫ్ శారీ జ్యువెలరీ కలెక్షన్ ను ఆవిష్కరించారు. హాఫ్ శారీ వెడ్డింగ్స్ అండ్ సెలబ్రేషన్స్ పేరుతో మూడు రోజుల పాటు ఈ ప్రదర్శన నిర్వహించనున్నారు. కాబోయే వధూవరులు, లంగా ఓణి వేడుక జరుపుకునే యువతులు, పెళ్లిళ్లు, పండుగల కోసం సిద్ధమవుతున్న కుటుంబాల నుండి ఈ ఎగ్జిబిషన్కు అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఇది నమ్మకం, సంప్రదాయం, కళానైపుణ్యంలో పీఎంజే జువెల్స్ కలిగి ఉన్న గొప్ప వారసత్వాన్ని మరోసారి చాటిచెబుతోంది. సిగ్నేచర్ డైమండ్ కలెక్షన్స్, రంగురంగుల రత్నాల మాస్టర్పీస్లు, సంప్రదాయ పోల్కి ఆభరణాల మేళవింపుతో ఈ ప్రదర్శన భారతీయ కళా వైభవాన్ని, ఆధునిక సొబగులను ప్రతిబింబిస్తోంది. కుటుంబాలన్నీ ఒకే చోట విస్తృతమైన శ్రేణిలో ఉన్న ఆభరణాలను పరిశీలిస్తున్నాయి. ఈ ప్రదర్శనలో ప్రధాన ఆకర్షణగా నిలిచిన సితార హాఫ్ శారీ జువెలరీ కలెక్షన్ ను ఆవిష్కరించారు. యువతులు తమ జీవితంలోని బాల్యం నుండి యవ్వనంలోకి అడుగుపెట్టే మధుర ఘట్టానికి ఇది ఒక కానుకగా నిలుస్తుంది. పీఎంజే జువెల్స్ బ్రాండ్ అంబాసిడర్ సితార ఘట్టమనేని పేరు మీద రూపొందించిన ఈ కలెక్షన్ యువత వారసత్వాన్ని, వారి ఆశయాలను గౌరవిస్తుంది. అంతరిక్షం, దక్షిణ భారత ప్రకృతి నమూనాల నుండి ప్రేరణ పొంది రూపొందించిన సితార కలెక్షన్, పురాతన కళానైపుణ్యంతో కూడిన క్లిష్టమైన డిజైన్లను కలిగి ఉంది. ఇది హాఫ్ శారీ వేడుకను ఒక గర్వించదగ్గ వారసత్వ క్షణంగా మారుస్తుంది. ఈ ప్రదర్శనకు వచ్చే సందర్శకులు ప్రత్యేక ప్రయోజనాలను కూడా పొందవచ్చు. ప్రతి రూ. 3 లక్షల కొనుగోలుపై ఉచిత బంగారు నాణేన్ని అందిస్తున్నారు. ఇది వారి వేడుకలను మరింత గుర్తుండిపోయేలా చేస్తుంది. ఒక ప్రత్యేక ఆఫర్గా, కస్టమర్లు తమ పాత బంగారాన్ని మార్చుకునేందుకు గ్రాముకు ఫ్లాట్ 150 రూపాయల తగ్గింపును పొందవచ్చునని నిర్వాహకులు తెలిపారు.

# పల్నాడు జిల్లాలో సీఎం పర్యటన

**మొదటి పేజీ తరువాయి**

స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఘన వ్యర్థాల సేకరణ కోసం నిర్దేశించిన స్వచ్ఛ రథాన్ని జెండా ఊపి ప్రారంభించిన ముఖ్యమంత్రి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇంటింటా చెత్త సేకరణ కోసం ఉద్దేశించిన పుష్ కార్ట్ లు, ఈ ఆటోస్ ను ప్రారంభించి వ్యర్థాల సేకరణ కోసం అనుసరించాల్సిన విధానాలను దిశానిర్దేశం చేసిన మార్చి నాటికల్లా గ్రామీణ ప్రాంతాల్లో వందశాతం మేర డోర్ టు డోర్ కలెక్షన్ చేపట్టాలని అదేవిధంగా పలనాడు జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను తిలకించిన ముఖ్యమంత్రి స్వయం సహాయ సంఘాల ద్వారా చేపట్టిన చిల్లీ, మెయిజ్ ప్రాసెసింగ్ ప్లాంట్, స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ తదితర స్టాళ్లను పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేసిన 561 స్వయం సహాయ సంఘాలకు 100.14 కోట్ల చెక్కును అందించడం జరిగింది. మొక్కజొన్న వేస్ట్‌తో తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించి ఉత్పత్తి వ్యయం తగ్గించేలా చర్యలు చేపట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో మంత్రులు నారాయణ, గొట్టిపాటి రవికుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



# గ్లోబల్ ఏఐ సమ్మిట్‌కు ఆర్.వి.ఆర్, జె.సి. విద్యార్థినులు

## - అభినందించిన సి.ఎం చంద్రబాబు

**మొదటి పేజీ తరువాయి**

ధోరణులు, ఆవిష్కరణలు, పరిశోధన అవకాశాలపై విలువైన సమాచారం తెలుసుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా పాల్గొన్న ఐటి నిపుణుల సందేశాలు, వారి ఆలోచనలు, నూతన ఆవిష్కరణలు, స్టార్టప్ అవకాశాలపై పొందిన అనుభవం తమ విద్యా ప్రస్థానానికి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని విద్యార్థినులు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని ప్రత్యక్షంగా కలుసుకోవడం తమకు ఎంతో ఆనందంగా ఉందని, "స్వర్ణాంధ్ర" లక్ష్య సాధనలో తమ వంతు బాధ్యత నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని పఠాన్ రాఫియా, ధూళిపాళ్ల నేహా పేర్కొన్నారు. సమ్మిట్‌లో ఏర్పాటు చేసిన స్టాల్‌ను సందర్శించి ప్రభుత్వ సాంకేతిక సేవలు, డిజిటల్ ఆవిష్కరణల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు విద్యార్థినులను అభినందించారు. కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా విద్యార్థినులు గ్లోబల్ స్థాయి పరిజ్ఞానం సంపాదించడంతో పాటు భవిష్యత్ వృత్తి జీవితానికి ఉపయోగపడే అనుభవాన్ని పొందుతారని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని తెలిపారు.

ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సదస్సులో తమ విద్యార్థులు పాల్గొనడం కళాశాలకే గర్వకారణమని కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్, అకడమిక్, ఆర్అండ్‌డీ డైరెక్టర్ డా. కె. రవీంద్ర, డైరెక్టర్ ఫైనాన్స్, అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాసరావు, వివిధ శాఖల విభాగాధిపతులు, రాఫియా, నేహాలను అభినందించారు.



# సిఎం చంద్రబాబు ను కలిసిన జంగా

## - టిటిడి వివాదం తర్వాత సిఎం ను కలవటం పై చర్చ

**మొదటి పేజీ తరువాయి**



మొదటిసారి టిటిడి బోర్డు మెంబర్ గా ఉన్నప్పటి నుండి జరుగుతుందని గత ప్రభుత్వం తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా గెస్ట్ హౌస్ కేటాయింపు ను వ్యతిరేకించిందని, ఇప్పటికే తాను కొంత నగదు చెల్లించి ఉండటం వలన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలిసి గెస్ట్ హౌస్ కేటాయింపు కోసం విజ్ఞప్తి చేయటం జరిగిందని, ఆ మేరకు పాలకమండలి లో మెజారిటీ సభ్యులు తనకు గెస్ట్ హౌస్ కేటాయింపు పై సానుకూలంగా స్పందించటం వలన జరిగిందని వివరణ యిచ్చారు. అంతేగాకుండా తిరుమల లో తన కంటే ముందు చాలా మంది కి గెస్ట్ హౌస్ లు కేటాయించారని చెప్పుకొస్తూ టిటిడి పాలకమండలి కి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఆ సమయం లో ముఖ్యమంత్రి చంద్రబాబు తనను కావాల్సిందిగా జంగా కు ఫోన్ చేయటం, సంక్రాంతి పండుగ వలన చంద్రబాబు తో జంగా భేటీ వాయిదా పడటం జరిగింది. తన రాజీనామా ముఖ్యమంత్రి చంద్రబాబు కు పంపించిన దగ్గర నుండి టిటిడి పాలకమండలి కార్యక్రమాలకు దూరంగా ఉండటం పై జిల్లా లో కొద్ది రోజుల పాటు చర్చ నడిచింది. సుమారు నెల రోజుల తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు ను జంగా కలవటం పై జిల్లా లో కొంత చర్చ నడుస్తోంది, సిఎం జంగా ను బుజ్జగించాడా.. సిఎం జంగా కు ఎలాంటి అభయం ఇచ్చాడనే దాని పై పల్నాడు జిల్లా తెలుగుదేశం కేడర్ లో ఆసక్తి నెలకొంది.

# గుంటూరు జిల్లా జైలును సందర్శించిన జిల్లా కమిటీ

## - ఖైదీలతో ముఖాముఖి మాట్లాడన కలెక్టర్



**మొదటి పేజీ తరువాయి**

సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. భోజన వసతుల నాణ్యత వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. కుల వివక్షలు వంటి సమస్యలు ఉన్నాయా అని ఆరా తీసారు.

జైలు సూపరింటెండెంట్ ఎ.బి.కాంత రాజు జైలులో వసతి సౌకర్యాలు, నిర్వహించే కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, అదనపు ఎస్పీ జి.వి రమణ మూర్తి, డి.ఎస్పీ అరవింద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.పద్మావతి, జిల్లా విద్యా శాఖ అధికారి డా.షేక్ సలీం భాషా, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు. చెన్నయ్య, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ జయలక్ష్మి, జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.దుర్గా భాయి, వయోజన విద్యా శాఖ ఉప సంచాలకులు కె.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




# పొన్నూరు సబ్ రిజిస్ట్రార్ పర్వీన్ బాబీ కు పదోన్నతి

## - కర్నూలు జిల్లా రిజిస్ట్రార్ గా బదిలీ



**పొన్నూరు మేజర్ న్యూస్ :** పొన్నూరు సబ్ రిజిస్ట్రార్ పర్వీన్ బాబీ జిల్లా రిజిస్ట్రార్ గా పదోన్నతి పొందారు. కర్నూలు జిల్లా రిజిస్టర్ గా బదిలీ పదోన్నతి పొంది, బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక కార్యాలయంలో పర్వీన్ బాబీ మాట్లాడుతూ ఏడాదిన్నర కాలంగా పొన్నూరు సబ్ రిజిస్టర్ గా సేవలు అందించినట్లు తెలిపారు. పర్వీన్ బాబీ ఉమ్మడి గుంటూరు జిల్లాలో పలు ప్రాంతాల్లో సబ్ రిజిస్ట్రార్ గా సేవలు అందించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, ప్రముఖులు శుభాకాంక్షలు తెలపారు.

# సుబ్బారావు కి నివాళులర్పించిన డాక్టర్ గోపిరెడ్డి



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గం, రొంపిచర్ల మండల వడ్లమూడివారిపాలెం గ్రామంలో ఆలపాటి సుబ్బారావు అనారోగ్యంతో మరణించిన సంగతి తెలుసుకున్న పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నరసరావుపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నాగేంద్రం పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి తన యొక్క ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వెంట రొంపిచర్ల మండల కన్వీనర్ కురగంటి శ్రీనివాసరెడ్డి, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు అన్నెం పున్నారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు పల్లపు అంజయ్య, బాల శ్రీనివాస రెడ్డి, వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వి.రెడ్డిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు వైద్య పరికరాలు పంపిణీ




**రొంపిచర్ల మేజర్ న్యూస్ :** మండలంలో వి.రెడ్డిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మునకు శనివారం రొంపిచర్ల ఎస్ బిఐ బ్యాంక్ వైద్య పరికరాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ బిఐ బ్యాంక్ మేనేజర్ పేర్ల మల్లిఖార్జునరావు మాట్లాడుతూ పాన్ ఇండియా సియస్ ఆర్ యాక్టివిటీస్ 2025-26 సంవత్సరానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు అవసరమైన వైద్య పరికరాలు అందజేశామని అన్నారు. వైద్యాధికారిణి రేవతిభాయి మాట్లాడుతూ తమ ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు అవసరమైన వైద్య పరికరాలు అందజేసిన బ్యాంక్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రము అభివృద్ధికి కృషి చేస్తున్న బ్యాంక్ సిబ్బందికి తాము రుణపడి ఉంటామని అన్నారు. వారు ఇచ్చిన వైద్య పరికరాలు ద్వారా రోగులకు మెరుగైన సేవలు అందిస్తా మని అన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు వైద్య పరికరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి




**దాచేపల్లి మేజర్ న్యూస్ :** ఈ నెల 23 వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి అయినట్లు పల్నాడు జిల్లా దాచేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి జె చంద్రశేఖర్ తెలిపారు. మొదటి సంవత్సరం కు సంబంధించి దాచేపల్లి పట్టణంలోని మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల, కెజిబివి బాలికల జూనియర్ కళాశాల, శ్రీ వికాస్ జూనియర్ కళాశాల, సాయి నోబుల్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు 522 మంది హాజరవుతున్నారన్నారు. అధేవిధంగా ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ కు చెందిన 490 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగు ఈ పరీక్షలు మార్చి నెల 18వ తేదీ వరకు జరుగుతాయని ప్రిన్సిపాల్ తెలిపారు. పరీక్షలకు చీఫ్ సూపరింటెండెంట్ గా కె.కోటేశ్వరి విధులు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పూర్తి స్థాయి ముందస్తు చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగాలి

-అమ్మకపు, కొనుగోలు దారులకు సి.ఇ.ఓ రామారావు సూచన






**గుంటూరుకలెక్టరేట్‌మేజర్‌న్యూస్:** వ్యవసాయం లేనిదే భారత దేశం ముందుకు సాగదు. అందుకే రైతు సంక్షేమంగా ఉంటే మానవాళి అందరూ క్షేమంగా ఉంటారని రైతు సాధికార సంస్థ కార్యనిర్వహణ అధికారి రామారావు పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడంతో పాటు రైతులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం (ఏ.పీ.సీఎన్ఎఫ్) కార్యక్రమంలో భాగంగా రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో గుంటూరులో 'కొనుగోలుదారులు మరియు విక్రేతల అవగాహన' కార్యక్రమాన్ని గుంటూరు లోని ఎన్.జి.ఓ కళ్యాణ మండపంలో శనివారం గుంటూరు డి పి యం రాజకుమారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడుతూ రసాయన వ్యవసాయం వల్ల వాతావరణంలో అనేక మార్పులు ఏర్పడుతున్నాయని, వాటిని అధిగమించాలంటే ప్రకృతి వ్యవసాయం ద్వారానే సాధ్యమని తెలిపారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 12 లక్షల మంది రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తున్నారని, అలాగే జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ ద్వారా 6 లక్షల 25 వేల మంది రైతులు కొత్తగా ప్రకృతి వ్యవసాయంలోకి అడుగుపెడుతున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాయని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శంగా తీసుకుని 25 రాష్ట్రాలతో పాటు శ్రీలంక, ఇండోనేషియా, జాంబియా దేశాల్లో కూడా ప్రకృతి వ్యవసాయాన్ని అవలంబిస్తున్నారని తెలిపారు. పంట కోత అనంతర యాజమాన్య పద్ధతులు, విలువ ఆధారిత ఉత్పత్తుల ప్యాకేజింగ్, లేబులింగ్ మరియు డిజిటల్ ప్లాట్‌ఫార్మ్ ద్వారా మార్కెటింగ్ చేసే విధానాలపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు సర్టిఫికేషన్ ఎంత కీలకమో వివరించారు. రైతులు బాగుపడాలంటే అందరం చేయి చేయి కలపాలని ఆయన కోరారు. అగ్రిగేటర్లు, వ్యాపారులు, బి.ఆర్.సి యజమానులు ముందు తరాలకు స్పూర్తినిచ్చే విధంగా ఈ ఉద్యమాన్ని మరింత స్పూర్తితో ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రకృతి వ్యవసాయ పారిశ్రామికవేత్తలు (బయ్యర్లు) పాల్గొని, తమకు కావాల్సిన ఉత్పత్తుల వివరాలను రైతులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా కొనుగోలుదారులు, విక్రేతల మధ్య ప్రత్యక్ష చర్చలు జరిగాయి. యంత్రాల సరఫరాదారులు, లాజిస్టిక్స్ ప్రతినిధులు రైతులకు తమ సేవలపై అవగాహన కల్పించారు. థీమాటిక్ లీడ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ రైతులు పండించిన ఆహార ఉత్పత్తులను అగ్రిగేటర్లు మంచి ధరకు కొనుగోలు చేసి వాటికి విలువ జోడించి వ్యాపారవేత్తలు కూడా అభివృద్ధి చెందాలని అన్నారు. బయో ఇన్‌పుట్ సెంటర్ల యజమానులు రైతులకు ఎల్లప్పుడూ ఇన్‌పుట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. చాలా మంది రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తే దిగుబడి తగ్గుతుందనే అపోహలను పి.ఎం.డి.ఎస్ తొలగించిందని అన్నారు. చదువుకున్న యువకులు ముందుకు వచ్చి రైతులు పండించిన ఉత్పత్తులను కొనుగోలు చేసి ప్రసార మాధ్యమాల ద్వారా విక్రయించి మంచి లాభాలు పొందాలని సూచించారు.ముందుగా వివిధ జిల్లాల నుండి వచ్చిన రైతులు వ్యాపారస్తులు ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పుతులతో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను రైతు సాధికార సంస్థ కార్యనిర్వహణ అధికారి రామారావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సినీయర్ కన్సల్టెంట్ ప్రణవ్ భార్గవ్ , మార్కెటింగ్ థీమాటిక్ లీడ్ వి.సి. భీజేష్, రైతు నేస్తం ఫౌండేషన్ వెంకటేశ్వరులు, వివిధ జిల్లాల జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు రాజకుమారి, సుభాషిని, షణ్ముఖ, సయ్యద్ ఉస్సేన్ షా తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ ఇండీ ఫిలిం ఫెస్టివల్ అవార్డులు అందుకున్న పూర్ణచంద్, రత్నాకర్






**తెనాలి, మేజర్ న్యూస్ :** గ్లోబల్ ఇండీ ఫిలిం ఫెస్టివల్ ఆఫ్ ఇండియా, దాశరథి థియేటర్ సంయుక్త నిర్వహణలో హైదరాబాద్‌లోని దాశరథి థియేటర్‌లో గ్లోబల్ ఇండీ ఫిలిం ఫెస్టివల్ అవార్డుల ప్రదానోత్సవం శుక్రవారం జరిగింది. ఫెస్టివల్ నిర్వాహకులు, సినీ దర్శకులు రామ్ రావిపల్లి అధ్యక్షత వహించారు. తెనాలి పట్టణానికి చెందిన ఈదర వేంకట పూర్ణ చంద్ రీబూట్ లఘు చిత్రాన్ని నిర్మించినందుకు బెస్ట్ ప్రొడ్యూసర్ గా, శిశిరం చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న వరల్డ్ రికార్డ్ హోల్డర్ కనపర్తి రత్నాకర్ బెస్ట్ మ్యూజిక్ వీడియో విభాగం లో బెస్ట్ డైరెక్టర్ అవార్డును అందుకున్నారు. అతిధులుగా విచ్చేసిన ప్రముఖ దర్శకులు రేలంగి నరసింహా రావు, వివిన్ ఆదిత్య, చంద్ర మహేష్, రాజా వన్నం రెడ్డి, సినీ రచయిత నివాస్, సినీ పాటల రచయిత స్వామి నాయుడు, టీవీ ప్రొడ్యూసర్ విజయదుర్గా, దాశరథి థియేటర్ కార్యదర్శి వినయ్ కుమార్ ల చేతుల మీదిగా వెంకట పూర్ణచంద్, రత్నాకర్ లు అవార్డులు అందుకున్నారు. జాతీయ స్థాయిలో జరిగిన ఫిల్మ్ ఫెస్ట్ లో పలు భాషలకు చెందిన లఘు చిత్రాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వెంకట పూర్ణచంద్ మాట్లాడుతూ ఈదర బ్యానర్ పై మరిన్ని సందేశాత్మక చిత్రాలను నిర్మిస్తామన్నారు. రత్నాకర్ మాట్లాడుతూ తనను ప్రోత్సహిస్తున్న నిర్మాతలు ఈదర వేంకట పూర్ణ చంద్, అమిరినేమి వెంకట్ ప్రసాద్, సాధు చలపతి, కన్నెగంటి రవి, అనిల్ మూకిరి, మ్యూజిక్ డైరెక్టర్ శాండీ అద్దంకి, గాయని భవ్య, పాటల రచయిత సురేంద్ర రొద్ద, నటీనటులకు, సంకేతక నిపుణులకు కృతజ్ఞతలు తెలిపారు. అవార్డులు అందుకున్న వెంకట పూర్ణచంద్, రత్నాకర్ లను శనివారం పలువురు కళాకారులు, పుర ప్రముఖులు అభినందించారు.

# సీఎం పర్యటన నేపథ్యంలో పారిశుధ్య నివారణకు ప్రత్యేక చర్యలు

– నగర కమిషనర్ కె.మయూర్ అశోక్

**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదివారం గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని సత్యసాయి స్పిరిట్యువల్ సొసైటీ ట్రస్ట్ ప్రాంగణంలో పోస్టల్ డిపార్ట్మెంట్ కార్యక్రమానికి హాజరవనున్నారని, సదరు పర్యటన మార్గంలో జిఎంసి నుండి చేపట్టాల్సిన పారిశుధ్య పనులు పిన్ పాయింట్ గా చేపట్టాలని, ప్రదానంగా జాతీయ రహదారి వెంబడి వ్యర్థాలను శుభ్రం చేయాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ప్రజారోగ్య అధికారు లను ఆదేశించారు. శనివారం ఏటుకూరు రోడ్ లోని జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుండి సత్యసాయి స్పిరిట్యువల్ సొసైటీ ట్రస్ట్ ప్రాంగణం, బుడంపాడు వరకు సర్వీస్ రోడ్ లో పర్యటించి, తీసుకోవా ల్సిన చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన జరిగే జాతీయ రహదారి పక్కన ఉన్న హెలిప్యాడ్ నుండి సత్యసాయి స్పిరిట్యువల్ సొసైటీ ట్రస్ట్ ప్రాంగణంలోని వేదిక వరకు ప్రత్యేక పారిశుధ్య పనులు, ఆక్రమణల తొలగింపు, ప్యాచ్ వర్క్ లు చేపట్టాల న్నారు. రోడ్, డివైడర్ల పక్కన వ్యర్థాలు లేకుండా చూడాల న్నారు. హెలిప్యాడ్ పరిసరాల్లో దుమ్ము లేవకుం డా వాటరింగ్ చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. 2



# పలనాడుకు కన్నెగంటి హనుమంతు పేరు పెట్టాలి



**గురజాల మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లాకు కన్నెగంటి హనుమంతు పేరు పెట్టాలి అని గురజాల మున్సిపల్ చైర్ పర్సన్ బడే జానీ డిమాండ్ చేశారు కన్నెగంటి హనుమంతు 104వ వర్ధంతి వేడుకల్లో ఆయన పాల్గొ నీ నివాళులర్పించారు దేశం కోసం ఆయన చేసిన త్యాగాలను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# విద్యార్థులకు వ్యక్తిగత ఆరోగ్యం పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలి



**తాడికొండ మేజర్ న్యూస్ :** గ్రామాలలోని విద్యార్థులకు వ్యక్తిగత ఆరోగ్యం పైన పరిసరాల పరిశుభ్రత పైన పూర్తిగా అవగాహన కల్పించే బాధ్యత ఉపాధ్యాయులైనని తాడికొండ శాసనసభ్యులు జనాల శ్రావణ్ కుమార్ అన్నారు. శనివారం నాడు పొన్నెకల్లు గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొని, ముందుగా గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను అంగనవాడి టీచర్స్ ను ఆదేశించారు. అనంతరం గ్రామాల్లో పురవీధులు గుండుగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు కూడా పరిసరాల పరిశుభ్రత పై అవగాహన పెంపొందించుకొని వ్యాధులకు దూరంగా ఉండాలన్నారు. గ్రామంలో మానవహారం చేసి గ్రామస్తులు చేత స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అనే నినాదంతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టాయిలెట్లు ఉపయోగంపై విద్యార్థులకు పలు సూచనలు చేసి వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పలువురు ఉపాధ్యాయులు,అంగన్వాడీ టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సెలవు రోజుల్లోను పనిచేయనున్నజిఎంసి క్యాష్ కౌంటర్లు

– నగర కమిషనర్ మయూర్ అశోక్



**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్ :** ఆస్తి పన్ను, బకాయిలను 2025--26 ఆర్థిక సంవత్సరంలో చెల్లించుటకు వీలుగా, ఆదివారం శెలవు రోజైనప్పటికీ కూడా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయాల్లో పన్నుచెల్లింపు కేంద్రాలు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు యధావిధిగా పనిచేస్తాయని, బకాయిదార్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగర ప్రజలు ఆస్తి, ఖాళీ స్థల పన్నులు మరియు నీటి పన్నులు పూర్తిగా చెల్లించి నగరాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఆదివారం సెలవు రోజైనప్పటికీ జిఎంసి ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయంలోని క్యాష్ కౌంటర్లలో నగర పాలక సంస్థకు చెల్లించవలసిన పన్ను చెల్లించవచ్చన్నారు.

# పదవులు తీసుకున్న వారు పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



**తాడికొండ మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో ని గ్రామస్థాయి నియోజకవర్గస్థాయి లలో వైఎస్ఆర్సిపి పార్టీ పదవులు తీసుకున్నవారు ఆ పదవిని ఒక అలంకరణగా భావించకుండా గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తాడికొండ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి వనమా బాల వజ్ర బాబు (డైమండ్ బాబు) అన్నారు. శనివారం నాడు తాడికొండ మండలం లోని వైఎస్సార్సీపీ కార్యకర్తలు పలు పదవులు పొందిన సందర్భంగా ఇంచార్జ్ వనమా బాల వజ్రా బాబు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవులు అలంకరణగా కాకుండా కష్టపడి పనిచేసి 2029 ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి జెండాను రెపరెపలాడించే బాధ్యత మీదేనని,ప్రతి గ్రామంలో వైసీపీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలో పలు పదవులు పొందిన రాయపూడి చైతన్య, షేక్ మీరావాలి, షేక్ సాదిక్, గోల్డ్ బాబు, చుక్క ఇమ్మానియేల్, తాడికొండ మండల పార్టీ అధ్యక్షులు వంగ పోలిరెడ్డి తో కలసి ఇన్చార్జికు పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు.

## హిందూ ఫార్మసీ కళాశాల సిబ్బందికి కొనాక్ డయాగ్నస్టిక్స్ ఆధ్వర్యంలో ఉచిత రక్త పరీక్షలు



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో ఫార్మాసుటికల్ రెగ్యులేటరీ అఫైర్స్ డిపార్ట్ మెంట్, ఫార్మసీ ప్రాక్టీసు డిపార్ట్ మెంట్ వారు గుంటూరు కొత్త పేట లోని కొనాక్ డయాగ్నస్టిక్స్ సహకారం తో కళాశాల లోని బోధన,బోధనేతర సిబ్బంది కి ఉచిత రక్త పరీక్షలు నిర్వహించారని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. నాగభూషణం ఒక ప్రకటనలో తెలపారు. కొనాక్ డయాగ్నస్టిక్స్ ల్యాబ్ ఇంచార్జి శ్రీ సాయి బాబా పర్యవేక్షణలో సుమారు 50 మందికి రక్తం లోని షుగర్, రక్త పీడనం (బి.పి), బి ఎం ఐ , థైరాయిడ్ ( టి ఎస్ హెచ్ ) పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల ద్వారా డయాబెటిస్, హైపర్ టెన్షన్ మరియు థైరాయిడ్ సమస్యలు ఉన్న వారి వివరాలు తెలుసుకొని తగు నివారణా చర్యలు తీసుకోవటానికి సహాయ పడుతుంది. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్. మధుసూదన రావు, కొనాక్ డయాగ్నస్టిక్స్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, ఫార్మాడి. డైరెక్టర్ డాక్టర్ పి. సీతారామయ్య, హెచ్.ఓ.డి. డాక్టర్ ఎన్. హేమ కుమారి పాల్గొన్నారు.

## ఆవులను రోడ్లపై వదలితే చర్యలు తప్పవు



**తెనాలి, మేజర్ న్యూస్ :** ఆవులను రోడ్ల పై వదిలితే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ ప్రజారోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు ఆవుల యజమానులను హెచ్చరించారు. రోడ్ల పై అడ్డుగా పడుకొని ట్రాఫిక్, దుకాణదారులకు ఇబ్బంది కలిగిస్తున్న ఆవులను తమ సిబ్బంది చేత బుర్రిపాలెం రోడ్ లోని శానిటరీ ఇన్స్పెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోనికి శనివారం తరలించారు. రోడ్లపై విచ్చలవిడిగా ఆవులను వదిలేస్తే జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. ఆవుల యజమానులు తమ ఆవులను వారి ఇండ్లలో కట్టి వేసుకోవాలని సూచించారు. రోడ్లపై ఆవులు తిష్టవేస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. ప్రధాన రహదారులు తిరుగుతూ అపరిశుభ్రం చేస్తున్నాయని, అలా జరగకుండా తమ ఆవులను కట్టడి చేసుకోవాలని లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సానిటరీ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ రావు, టీవీఎస్ ప్రసాద్, గుమ్మడి ప్రసాద్, పి అనుపమ, ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ సుబ్బారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## అభయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి,దంత వైద్య పరీక్షలు




**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** అభయ చారిటబుల్ ట్రస్ట్ సొసైటీ ఆధ్వర్యంలో మెడెక్స్ హాస్పటల్ సహకారంతో శనివారం ఉచిత కంటి ఆరోగ్య పరీక్ష శిబిరం నందు డాక్టర్ పొట్లూరి అపర్ణ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. రెటీనా సమస్యలను గ్లా కోమ స్క్రీనింగ్ లాంటి పలు పరీక్షలను నిర్వహించి సూచనలను అందజేశారు. డాక్టర్ కావ్య శ్రీ ఆధ్వర్యంలో దంత పరీక్షలు నిర్వహించారు. అభయ చారిటబుల్ ప్రతి నిధులు తులసీ ధర్మ చరణ్,డాక్టర్ పి.చంద్రశేఖర్ ల ఆధ్వర్యంలో రెడ్డిపాలెం లోని వేద సీడ్స్ కార్యాలయంలో ఈ వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం కళ్ళజోలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసీ ధర్మ చరణ్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన నేత్రాలే మానవాళికి మనుగడికి మూలాధారం అన్నారు. అదే విధంగా భాష్యం రామకృష్ణ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఆర్థికంగా వెనకబడిన వారిని ఆదుకోవడమే అభయ చారిటబుల్ ట్రస్ట్ ధ్యేయమన్నారు. వేద సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ నేత్ర పరిరక్షణ పట్ల శ్రద్ధ చూపాలన్నారు. ప్రముఖ వైద్యులు అపర్ణ మాట్లాడుతూ నేత్ర సమస్యల పట్ల అవగాహన పెంపొదించుకోవాలన్నారు. డెంటల్ డాక్టర్ కావ్య శ్రీ మాట్లాడుతూ ప్రాథమిక దశలోనే దంత సమస్యలను వైద్యుల సహకారంతో పరిష్కరించుకోవాలని సూచించారు. అనంతరం రోగులకు పరీక్ష లు చేశారు.ఈ కార్యక్రమంలో తులసి విశ్వంభర్ , పచమట్ల ఉదయరాజ్ గారు , తాయి శ్రీనివాసరావు గారు, గుడి సతీష్ కుమార్ , తోట రంగారావు, గాజుల సాయిరాం, తెలప్రోలు వెంకట్రావు గారు, మంగిశెట్టి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# క్లస్టర్, హోమ్ కంపోస్ట్ తయారీని ప్రోత్సహిస్తాం

### - నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర



**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో ప్రతి రోజు ఉత్పత్తి అయ్యే వ్యర్థాల సమర్ధ నిర్వహణకు క్లస్టర్, హోమ్ కంపోస్ట్ తయారీని ప్రోత్సహిస్తామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. శనివారం స్వర్ణాంధ్ర -- స్వచ్ఛాంధ్రలో "జీరో లిట్టర్ గవర్నెన్స్" థీమ్ లో భాగంగా గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగర కమిషనర్ కె.మయూర్ అశోక్, డిప్యూటీ మేయర్ షేక్ సజిలా, అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి స్థానిక ఉద్యోగ నగర్ సచివాలయంలో క్లస్టర్ కంపోస్ట్ యూనిట్ ప్రారంభం, హోమ్ కంపోస్ట్ తయారీ ద్వారా కిచెన్ గార్డెన్ చేస్తున్న గృహాల పరిశీలన, విద్యార్థులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి వచ్చే వ్యర్థాలను కంపోస్ట్ గా మార్చుకొని, కిచెన్ గార్డెన్ లు ఏర్పాటు చేసుకోవడం ద్వారా చెత్త సమస్యకు పరిష్కారంతో పాటు ఆరోగ్యకరమైన కూరగాయలు, ఆకుకూరలు పండించుకోవచ్చని పేర్కొన్నారు. అలాగే వ్యర్థాలను తడిపొడిగా వేరు చేసి ప్రజారోగ్య కార్మికులకే ఇవ్వాలని, రోడ్ల మీద, డ్రైన్లు, ఖాళీ స్థలాల్లో వేయవద్దని, అలా వేసినచో దోమలు పెరిగి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. నగరాన్ని స్వచ్ఛ, గ్రీన్ నగరంగా తీర్చిదిద్దుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కమిషనర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర -- స్వచ్ఛాంధ్రలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీరో లిట్టర్ గవర్నెన్స్ థీమ్ కు అనుగుణంగా వార్డ్ ల వారీగా క్లస్టర్ కంపోస్ట్ యూనిట్ల ఏర్పాటుకు, ప్రతి సచివాలయం పరిధిలోని గృహాల్లో హోమ్ కంపోస్ట్ తయారీని ప్రోత్సహిస్తామన్నారు. నగరంలో అన్ని వార్డ్ లలో స్వర్ణాంధ్ర -- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు ప్రజలు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో వ్యర్థాల నిర్వహణపై ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ హైస్కూల్ ల్లో విద్యార్థులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేసి, మాట్లాడుతూ విద్యార్థులు చేతుల శుభ్రతను పాటించడం ద్వారా అనేక వ్యాధులకు దూరంగా ఉండవచ్చన్నారు. పాఠశాల ఆవరణలో ఐటిసి సహకారంతో కంపోస్ట్ యూనిట్ నిర్వహణ అభినందనీయమని, తమ దృష్టికి తెచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

# డాక్టర్ వైయస్సార్ పేరును వెంటనే పునరుద్ధరించాలి

### - అంబటి మురళీకృష్ణ
### - రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన విద్యార్థి విభాగం



**పెదకాకాని మేజర్ న్యూస్ :** గత మూడు రోజుల క్రితం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలోని ఇంజనీరింగ్ కళాశాలకు మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరును తొలగించిన విషయమై శనివారం పొన్నూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ వైస్ చాన్సలర్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ 2009-10 కాలంలో విశ్వవిద్యాలయ ప్రాంగణంలో స్థాపించబడిన ఇంజనీరింగ్ కళాశాల లో సాంకేతిక విద్యను విస్తరించడం, గ్రామీణ మరియు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ఇంజనీరింగ్ విద్య అందుబాటులోకి తీసుకురావడం, రాష్ట్ర సాంకేతిక మౌలిక వసతులను బలోపేతం చేయడం వంటి లక్ష్యాలతో స్థాపించబడినదని. ఆ కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్య విస్తరణకు ప్రాధాన్యతనిస్తూ అనేక విద్య మరియు మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిందని దానికి గుర్తుగా 2009వ సంవత్సరంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆకస్మిక మరణం అనంతరం ప్రజా సంక్షేమం విద్యా విస్తరణ మౌలిక వసతుల అభివృద్ధి మరియు సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన విశేష సేవలను గుర్తిస్తూ విశ్వవిద్యాలయానికి సంబంధించిన చట్టబద్ధ సంస్థలు ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఆ ఇంజనీరింగ్ కళాశాలకు ఆయన పేరుని గుర్తుగా పెట్టడం జరిగిందని ఆ తదుపరి కాలంలో ఈ సంస్థ డాక్టర్ వైయస్సార్ ఆచార్య




నాగార్జున విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల పేరుతో విద్యా రికార్డులు ప్రవేశ ప్రకటనలు పరీక్ష పత్రాలు అధికారిక ఉత్తర్వులు విశ్వవిద్యాలయ కమ్యూనికేషన్లు మరియు ప్రజా వినియోగంలో విస్తృత గుర్తింపును పొంది విద్యా ప్రతిష్ట ఈ విశ్వవిద్యాలయంలో చరిత్రలో అంతర్భాగంగా మారిందని అన్నారు ఇటీవల కాలంలో ఆ కళాశాల పేరు నుండి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరును తొలగించటం నిజంగా చాలా హేయమైన చర్య అని పేర్కొన్నారు ఒకవేళ విశ్వవిద్యాలయానికి పేరు మార్పు చేయదలుచుకుంటే చట్టబద్ధ సంస్థలైన ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ లేదా అకాడమిక్ సనేట్ ముందు ఉంచకుండా తగిన చర్చ లేకుండా రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతి లేకుండానే ఇలా చేయటం పేరు మార్పు చేయటం నిజంగా చాలా హేయమైన చర్య అని. తెలిపారు విధి విధానాలు పాటించకుండా పేరు తొలగించబడినట్లు తేలిన పక్షంలో చట్టబద్ధ సంస్థల కుదిరి నిర్ణయం వచ్చేవరకు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరును తక్షణమే పునరుద్ధరించాలి అని డిమాండ్ చేస్తూ ఇంచార్జి వైస్ చాన్సలర్ గంగాధరం కి వినతి పత్రం అందజేయడం జరిగినది. ఇంకా ఈ కార్యక్రమంలో పలు అనుబంధం విభాగాల నాయకులు, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విద్యార్థి విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం యూనివర్సిటీ మెయిన్ గేటు వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.

## తడి చెత్తను మిరియాలపొడి ఎరువుగా ఉపయోగించవచ్చు

**తెనాలి, మేజర్ న్యూస్ :** తడి చెత్తను సేంద్రియ ఎరువుగా తయారు చేసుకోవడం వల్ల చెత్త ను చాలావరకు తగ్గించవచ్చని మున్సిపల్ కమిషనర్ రామా అప్పలనాయుడు తెలిపారు. స్థానిక చెంచుపేటలో పురపాలక సంఘ ఆధ్వర్యంలో నడుస్తున్న సేంద్రీయ కూరగాయల సాగు కేంద్రంను శనివారం ఆయన సందర్శించి అరటి పిలకలు నాటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వచ్చే చెత్తను తడి చెత్త పొడి చెత్త గా వికేంద్రీకరణ చేసి తడి చెత్త ద్వారా సేంద్రియ ఎరువును తయారు చేసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు. కూరగాయలు ఇతర వ్యర్థాలను ఎవరి ఇండ్లలో వారు ఒక డబ్బాలో వేసి ఎరువుగా తయారు చేసుకొని తమ ఇండల్లో, పెరట్లో పెంచుకునే కూరగాయ మొక్కలకు, పూల మొక్కలకు వినియోగించుకోవడం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయని అన్నారు. తద్వారా చెత్త బయటకు రాకుండా ఎక్కడికక్కడ ఎరువుగా తయారు చేసుకోవడం ద్వారా చెత్తను తగ్గించవచ్చని చెప్పారు. ఈ విధానంపై మున్సిపల్ సిబ్బంది నగర దీపికలు, అవగాహన కల్పిస్తారని చెప్పారు. చెంచుపేటలో పురపాలక సంఘం నిర్వహిస్తున్న సేంద్రీయ కేంద్రంలో కూరగాయల తడి చెత్త ద్వారా తయారుచేసిన 50 కేజీల సేంద్రియ ఎరువును 200 అరటి పిలక లకు ఎరువుగా వాడుతున్నట్లు చెప్పారు. సేంద్రియ ఎరువు ద్వారా పండించిన కూరగాయల ద్వారా మంచి ఆరోగ్యం పొందవచ్చునని తెలిపారు. చెత్తను తగ్గించి, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కమిషనర్ కోరారు.



# చెత్తరహిత తెనాలి నిర్మాణాన్ని సహకరించండి - కమీషనర్ అప్పలనాయుడు



**తెనాలి, మేజర్ న్యూస్ :** చెత్త రహిత ప్రాంతంగా తెనాలి పట్టణాన్ని తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని మున్సిపల్ కమీషనర్ మున్సిపల్ కమిషనర్ రామా అప్పలనాయుడు పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడో శనివారం నిర్వహిస్తున్న సాస కార్యక్రమం స్థానిక మారిసుపేటలోని నల్లమోతు చెంచు రామానాయుడు మున్సిపల్ హైస్కూల్ లో భాగంగా శనివారం జీరో వేస్ట్ లిట్టర్ గవర్నెన్స్ అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ రామా అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రతి ఇంటిలో, ప్రతి పాఠశాలలో, అన్ని ప్రాంతాలు చెత్తరహిత ప్రాంతాలుగా మారవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తరగతిగదినుండే ఈ మార్పు ప్రారంభం అవ్వాలని, వాడేసిన పెన్నులు, చిత్తు కాగితములు వంటివి ఎక్కడపడితే అక్కడ వేయకుండా డస్ట్ బిన్ లో వేసే అలవాటు విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. పాఠశాలలో భోజన సమయంలో వచ్చే వ్యర్థాలను పురపాలక సంఘం వారు ఏర్పాటు చేసే ఒక డబ్బాలో వేయాలని దానిని ఎరువుగా తయారు చేసుకుని మొక్కలకు వాడుకోవచ్చని అందుకు సంబంధించిన సామాగ్రిని పురపాలక సంఘమే ఏర్పాటు చేస్తుందని చెప్పారు. ఎక్కడ చెత్తను అక్కడే ఎరువుగా తయారు చేయటం సరళీకృత విధానాల ద్వారా తరలించటం లక్ష్యంగా ఈ జీరో వేస్ట్ లిట్టర్ గవర్నెన్స్ తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇంటిలో వచ్చే తడి చెత్తను ఎరువుగా తయారు చేయటం, పొడి చెత్తను నిల్వచేసి పురపాలక సంఘానికి నేరుగా అందించడం ద్వారా ఈ లక్ష్యాన్ని మనం చేరుకోగలమని చెప్పారు. పొడి చెత్తను నిల్వచేసి తమకు సమాచారం ఇస్తే దానిని సేకరించి కొంత సొమ్ము కూడా తిరిగి ఇవ్వడం జరుగుతుందని దానితోపాటు ఎలక్ట్రానిక్ వేస్ట్ ను కూడా పురపాలక సంఘానికి అందించాలని తెలియజేశారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని భూమిలో కుళ్ళిపోయిన స్వభావం కల చెత్త వలన భావితరాలకు నష్టం వాటిల్లుతుందని చెప్పారు. చెత్త సేకరణకు పుర పాలక సంఘం అన్ని విధాల ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు. చెత్త రహిత ప్రాంతంగా మన పట్టణాన్ని తీర్చిదిద్దడంలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల్లో విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని కలిగించడానికి ప్రతినెల రెండు, నాలుగు ఆదివారాలలో హ్యాపీ సండే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు, 22వ తేదీ ఆదివారం చినరావూరు పార్క్ వద్ద ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అందరూ పాల్గొని తమకు వచ్చిన కళలను ఇక్కడ ప్రదర్శించవచ్చని తెలియజేశారు. అనంతరం విద్యార్థులు మున్సిపల్ సిబ్బంది శానిటరీ ఇన్స్పెక్టర్లు సానిటరీ సెక్రటరీ అందరితో స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. మెప్మా రిసోర్స్ పర్సన్స్ తో కమిషనర్ రామా అప్పలనాయుడు మాట్లాడుతూ సానిటరీ సెక్రటరీలు ఆర్పీలు పురమిత్ర యాపుపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు ఆ యాప్ ను డౌన్లోడ్ చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని కోరారు. పురమిత్ర యాప్ పై అవగాహన కల్పించే విషయంలో ఎవరు నిర్లక్ష్యంగా ఉండవద్దని తెలిపారు. దీని ద్వారా దీని ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియచేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రులకు చెత్తను ఎరువుగా మార్చే విధానంపై తెలియజేయడంతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని కోరారు. సీఎంఎం విజయ కుమారి, సానిటరీ ఇన్స్పెక్టర్లు గుమ్మడి ప్రసాద్, శ్రీనివాసరావు, టీపీఎస్ ఎన్ ప్రసాద్, అనుపమ, ప్రధాన ఉపాధ్యాయులు కరీముల్లా, శ్రీదేవి,సానిటరీ సెక్రటరీలు, ఆర్పీలు నగర దీపికలు, సిబ్బంది పాల్గొన్నారు.

# అత్యాధునిక సాంకేతికతతో మెదడు ఎన్యూరిజం చికిత్స

**– ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల్లో మొట్ట మొదటి కేసు**



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** తెలుగు రాష్ట్రాల్లో తొలిసారి నీక్ స్టెంట్ సాంకేతికతతో మెదడు ఎన్యూరిజం చికిత్సను కిమ్స్ శిఖర హాస్పిటల్స్ వైద్య బృందం విజయవంతంగా నిర్వహించారు. గుంటూరుకు చెందిన వై. శ్రీనివాసరావు కిమ్స్ శిఖర హాస్పిటల్ డా లక్ష్మణ్ చిట్టెం, న్యూరోసర్జన్ను ట్రీట్మెంట్ కోసం సంప్రదించారు రక్త నాళం ఉబ్బటం వలన మెదడులో రక్త స్రావం అయ్యిందని, గతంలో ఇతనికి గుండెకు సంబంధించిన సమస్య కూడా ఉండటం వలన ట్రీట్మెంట్ చాలా క్లిష్టమైందని సర్జరీ లేదా కాయిలింగ్ అనే టెక్నిక్ చేయాలనే నిర్ధారించి కుటుంబ సభ్యులకు సమస్య తీవ్రతను తెలిపారు. డా సూరా ప్రదీప్ కుమార్ రెడ్డి, న్యూరాలజిస్ట్, డా గొట్టిపాటి పుష్పక్ వెంకట్ చౌదరి, కన్సల్టెంట్ న్యూరో ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ కూడా పేషేంట్ పరీక్షించి నీక్ స్టెంట్(ఫ్లోడైవర్టర్) సాంకేతికతతో మెదడు ఇంటర్వెన్షన్ చేయటం ఈ సమస్యకు పరిష్కారం అని కుటుంబ సభ్యులకు తెలిపి ప్రొసీజర్ ను విజయవంతంగా నిర్వహించారు. డా గొట్టిపాటి పుష్పక్ వెంకట్ చౌదరి, కన్సల్టెంట్ న్యూరో ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ మాట్లాడుతూ మధ్య మెదడు ధమనుల విభజన ప్రాంతంలో ఎన్యూరిజం సాధారణంగా కనిపించే స్థలం అయినప్పటికీ దాని వైడ్-నెక్ నిర్మాణం కారణంగా సాధారణ కాయిలింగ్ విధానంతో చికిత్స చేయడం క్లిష్టంగా మారింది. ఈ సందర్భంలో ప్రత్యేకంగా రూపొందించిన నీక్ స్టెంట్ (ఫ్లోడైవర్టర్) పరికరాన్ని ఉపయోగించి ఎన్యూరిజం సురక్షితంగా మూసివేసి చుట్టుపక్కల రక్తనాళాల్లో సహజ రక్త ప్రవాహాన్ని కాపాడగలిగారు. శస్త్ర చికిత్స సమయంలో డా. కళ్యాణ్, అనస్థీషియాలజీ విభాగాధిపతి కీలక పాత్ర పోషించారు. శస్త్రచికిత్స అనంతరం రోగి పర్యవేక్షణలో డా. భరత్ పాములపాటి, ఐ.సి.యు ఇంఛార్జ్ వారి బృందం సమర్థవంతమైన సేవలు అందించారు. ఆసుపత్రి పరిపాలన విభాగం నుండి డా. వినోద్, మెడికల్ సూపరింటెండెంట్, డా. ఎన్.వి. హరికుమార్, యూనిట్ హెడ్, మార్గదర్శకత్వం అందించారు. ఈ విజయవంతమైన చికిత్స ఆధునిక మినిమల్ ఇన్వేసివ్ న్యూరో వైద్యసేవలకు మరో ముఖ్యమైన ముందడుగుగా నిలిచింది.

# విజ్ఞాన్స్ వర్సిటీలో ఘనంగా థింగ్క్యూబేటర్ ఎక్స్పర్ట్ మీట్

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలోని డీన్ ఏఏపీ--ఎఫ్ఏ కార్యాలయం, విజ్ఞాన్స్ టీబీఐ కౌన్సిల్, ఈ--సెల్ సంయుక్త ఆధ్వర్యంలో నాస్కామ్ ఫౌండేషన్, సిస్కోల ఆర్థిక సౌజన్యంతో కోహోర్ట్--9 కోసం నిర్వహించిన "థింగ్క్యూబేటర్ ఎక్స్పర్ట్ మీట్" ఓరియెంటేషన్ ప్రోగ్రామ్ను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో సామాజిక ఆవిష్కరణలు పెంపొందించి, ప్రారంభ దశ ఆలోచనలను సమాజానికి ఉపయోగపడే పరిష్కారాలుగా అభివృద్ధి చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాస్కామ్ ఫౌండేషన్ -- సోషల్ ఇన్నోవేషన్ ఫర్ యూత్ ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ శ్రేయ శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు థింగ్క్యూబేటర్ కార్యక్రమం ద్వారా లభించే అవకాశాలు, ఎంపిక విధానం, ప్రాజెక్ట్ అభివృద్ధి దశలు తదితర అంశాలను వివరించారు. విద్యార్థుల సృజనాత్మక ఆలోచనలను సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో సామాజిక సమస్యలకు పరిష్కారాలుగా మలచుకోవాలని సూచించారు. సిస్కో సిస్టమ్స్, నాస్కామ్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న థింగ్క్యూబేటర్ ప్రోగ్రామ్ దేశవ్యాప్తంగా ప్రతిభావంతులైన విద్యార్థి ఆవిష్కర్తలను గుర్తించి ప్రోత్సహించే లక్ష్యంతో రూపొందించబడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపికైన 100 మంది విద్యార్థి ఆలోచనలకు ప్రోటోటైప్ అభివృద్ధికి సాంకేతిక సహాయం అందించబడుతుందన్నారు. విశ్వవిద్యాలయం విద్యార్థుల్లో ఔత్సాహిక వ్యాపార దృక్పథం, ఆవిష్కరణాత్మక ఆలోచనా శక్తి, సామాజిక బాధ్యత పెంపొందించేందుకు దోహదపడు తుందన్నారు. కార్యక్రమం ముగింపులో ముఖ్య అతిథిని ఘనంగా సన్మానించారు. వివిధ విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నేడు గారపాడు ప్రసన్నాంజనేయ స్వామి మూడవ వార్షికోత్సవం



**పెదకూరపాడు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గారపాడు గ్రామంలో ఈనెల 22వ తేదీన ప్రసన్నాంజనేయ స్వామి మూడవ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు శనివారం ప్రకటనలో తెలిపారు అనంతరం వారు ఆదివారం వేదమంత్రాలు మంగళవాద్యా నడుమున గణపతి పూజతో ప్రారంభించి ఆంజనేయ స్వామికి పంచామృత అభిషేకాలు భక్తులచే ఆకు పూజ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు వారి తెలిపారు అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాలతో పాటు అన్నదాన కార్యక్రమం భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## పట్టుదల ఏకాగ్రతతో చదివితే సాధించలేనిది లేదు

**- స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ సుబ్బారావు**




**పెదకూరపాడు మేజర్ న్యూస్ :**పట్టుదల ఏకాగ్రతతో చదివితే సాధించలేనిది లేదని విద్యార్థుల భవిష్యత్తుకు పదవ తరగతి తొలిమెట్టు జీవిత గమ్యానికి పునాది అని స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్,రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ముఖ్య ఆర్థిక అధికారి కొర్లకుంట వెంకట సుబ్బారావు అన్నారు.జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ,1981 నుండి 1986 వ సంవత్సర పూర్వ విద్యార్థుల సంయుక్త ఆధ్వర్యంలో పెదకూరపాడు లోని జిల్లా పరిషత్ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ అవర్లను పురస్కరించుకొని న్యూట్రిషన్ ఫుడ్ పంపిణీని శనివారం సుబ్బారావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు పూర్తయ్యేంతవరకు ప్రతిరోజు న్యూట్రిషన్ ఫుడ్ పంపిణీ చేస్తామన్నారు. కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నారు.జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కాకాని వెంకటరమణ మాట్లాడుతూ పట్టుదలతో ,ఏకాగ్రతతో చదివితే సాధించలేనిది లేదన్నారు.జన చైతన్య సమితి కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు మాట్లాడుతూ విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు అని అలాంటి విద్యను ఎవరు నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మంచినీళ్ల శ్రీధర్, చెన్నంశెట్టి బాజి,దాసరి విజయ్ బెన్నిబాబు, ఉపాధ్యాయులు కుంభ రాధాకృష్ణ,కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వినుకొండ ఆర్టీసి ఆకస్మిక తనిఖీలు చేసిన డిపీటీఓ





**వినుకొండ మేజర్ న్యూస్:** వినుకొండ డిపోలో శనివారం డిపిటీఓ కె. అజిత కుమారి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టోర్, టైర్స్, ట్రిమ్మర్, పెయింటర్, బ్లాక్స్మిత్ తదితర అనుబంధ విభాగాలను సమగ్రంగా పరిశీలించారు. కొన్ని బస్సులను భౌతికంగా తనిఖీ చేసి వాటి నిర్వహణ, స్థితిగతులను సమీక్షించారు. స్క్రాప్కు పంపాల్సిన బస్సుల యూనిట్ ఫిట్మెంట్, స్క్రాప్ యార్డ్కు తరలింపు విధివిధానాలపై అధికారులతో చర్చించారు. డిపోలో నిర్వహిస్తున్న రిజిస్టర్లు, కార్యాలయ ఫైళ్ల అప్డేట్ స్థితిని పరిశీలించి సంబంధిత అధికారులకు కీలక సూచనలు చేశారు. సిబ్బందితో సమావేశమై, ముఖ్యంగా కేఎంపీఎల్ పెంపు, రికార్డు నిర్వహణలో ఖచ్చితత్వం, పనితీరులో మెరుగుదల కోసం అనుసరించాల్సిన చర్యలపై మార్గదర్శకాలు అందించారు. అలాగే స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా బస్టాండ్, గ్యారేజీ పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ కార్యక్రమం చేపట్టి, సిబ్బందితో స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ జే. నాగేశ్వరరావు, ఏడీసీ ధనలక్ష్మి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కె ఎల్ యు లో అంతర్జాతీయ మహిళా సమ్మిట్

**తాడేపల్లి మేజన్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 23 ,24 తేదీలలో కోనేరు లక్ష్మయ్య ఇంజనీరింగ్ కాలేజీలో అంతర్జాతీయ మహిళా సమ్మిట్ నిర్వహించనున్నట్లు కళాశాల ఉమెన్ డెవలప్మెంట్ కన్వీనర్ కె రూత్ రమ్య తెలిపారు. ఈ సమ్మెట్ లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు సీతా శర్మ రాష్ట్ర మహిళా కమిషనర్ రాయపాటి శైలజ డాక్టర్ నాన్సీ జునేజ్ తో పాటు అనేకమంది ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా అభ్యున్నతికి సంబంధించిన అన్ని అంశాలు చర్చించ నున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక కళాశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు ఈ సమ్మెట్లో పాల్గొంటారన్నారు.

## మాతృభాష ప పట్టు సాధించాలి



**తాడేపల్లి మేజర్ న్యూస్ :** మాతృభషపై పట్టు సాధించాలని అరవింద పాఠశాల ప్రిన్సిపల్ ఇంద్రాణి విద్యార్థిని విద్యార్థులను కోరారు తాడేపల్లి మండలంలోని కుంచన పల్లి లో ఉన్న అరవింద పాఠశాలలలో శనివారం విద్యార్థిని విద్యార్థులకు అష్టావధానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంతరించిపోతున్న భాషల పరిరక్షణకు యునెస్కో ఫిబ్రవరి 21వ తేదీన అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవాన్ని ప్రకటించిందని తెలిపారు. చిన్నప్పటి నుండి భాషపై పట్టు సాధించాలని పుస్తక పఠనం అలవర్చుకోవాలని పాఠశాలలో ఉన్న అనేక రకాల పుస్తకాలు చదవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు పండిట్ హనుమంతరావు అష్టావధానం కార్యక్రమాన్ని నిర్వహించారు.

## షేక్ మస్తాన్ వలి మృతదేహానికి నివాళులర్పించిన దరువూరి



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని 29వ వార్డు వార్డులో మృతి చెందిన షేక్ మస్తాన్ వలి పార్థివ దేహానికి తెలుగుదేశం పార్టీ నరసరావుపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు దరువూరి నాగేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. శనివారం కౌన్సిలర్ జానీ భాషా సమాచారం మేరకు వార్డులో పర్యటించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ రాంబొ బుడే , పట్టణ పార్టీ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి , పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి నూర్ భాషా జానీ బాబు, మైనార్టీ నాయకుడు షేక్ బాబు, మరియు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సీఎంకు అభినందనలు తెలిపిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి దంపతులు



**వినుకొండ మేజర్ న్యూస్:** స్వర్ణాంధ్ర- స్వచ్ఛ్ ఆంధ్ర లో భాగంగా శనివారం వినుకొండలో జరిగిన ప్రజావేదిక సభలో ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు- లీలావతి దంపతులు సీఎం చంద్రబాబు నాయుడు ని కలిసి దృశ్యాలువతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి ఆయన ఆశీస్సులు పొందారు. వినుకొండ నియోజకవర్గంలో పి 4 క్రింద 100 పేద కుటుంబాలను శివశక్తి ఫౌండేషన్ నుండి దత్తత తీసుకోవడం అభినందనీయమని, ఆ కుటుంబాలకు మీరు మెరుగైన సేవలు అందించాలని జీవి దంపతులకు సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు.

# పారదర్శకతకు ప్రతిరూపం మా-ఎపి కార్డులు

### -నన్నపనేని రాజకుమారి

### - ఉచితంగా 2026 తొలి కార్డులు జారీ



**తెనాలి, మేజర్ న్యూస్ :** ఎలాంటి సభ్యత్వ రుసుశీ తీసుకోకుండా ఉచితంగా మా-ఏపీ కార్డులను జారీచేయడశీ పారదర్శకతకు ప్రతిరూపమని ఆంధ్ర ప్రదేశ్ మహిళా కమీషన్ మాజీ చైర్మన్ నన్నపనేని రాజకుమారి అన్నారు. స్థానిక మా-ఏపి కార్యాలయశీలో 2026 సంవత్సర తొలి కార్డులను శనివారం అమె మహిళా ఆర్టిస్టులకు అందజేశారు. ఇటీవల తెనాలిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ వేడుకల పోటీల్లో ఉత్తమ నటిగా జ్యూరీ ఎశీపిక చేసిన జంగారెడ్డిగూడెంకు చెందిన సుజిత, ఉత్తమ కేరెక్టరు నటిగా అవార్డు అందుకున్న పాలకొల్లు సాయి ప్రకర్ష లకు మా ఏపీ సభ్యత్వం కార్డులను నన్నపనేని రాజకుమారి అందచేశారు. ఈ సందర్భశీగా రాజ కుమారి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో సినీపరిశ్రమ అభివృద్ధి కోసం దిలీప్ రాజా చేస్తున్న కృషిని ఆమె కొనియాడారు. ముఖ్యమంత్రికి ఆంధ్రలో సినీ పరిశ్రమ అభివృద్ధి గురించి మాట్లాడతానన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపైనున్న గౌరవంతో గతంలో తన దర్శకత్వంలో విడుదలయిన పండుగాడి ఫోటో స్టూడియో సినిమాను పూర్తిగా ఆంధ్రాలోనే దిలీప్ రాజా చిత్రీకరించారన్నారు. కార్డుల పేరుతో కొందరు లక్షల రూపాయలు వసూలుచేస్తున్న సంస్థలపట్ల ఔత్సాహిక కళాకారులు అప్రమత్తశీగా ఉండాలని ఆమె సూచించారు. మా-ఏపీ వ్యవస్థాపకులు, సినీదర్శకుడు దిలీప్ రాజా మాట్లాడుతూ అర్హతగల నిజమైన నటీనటులకు, సాంకేతిక నిపుణులకు మాత్రమే మా-ఏపి 2024 నుండి ఎలాంటి సభ్యత్వ రుసుశీ తీసుకోకుండా కార్డులను జారీచేస్తున్నట్లు చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్ లో సినిమా షూటింగ్ లు జరగాలనే ధ్యేయశీతో మూవీ ఆర్టిస్టు అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ 24 విభాగాల యూనియన్ పనిచేస్తుందన్నారు. తమ గమ్యం గమనం లక్ష్యం ధ్యేయం ఆంద్రాలో పునర్వవస్తీకరణ చట్టంమేరకు పరిశ్రమ స్థిరపడటమేనని ఆయన వివరించారు. లఘు చిత్రాల ఉత్తమ నటి సుజిత మాట్లాడుతు సినిమాల్లో నటించడానికి మా-ఎపి పెదబాలశిక్షగా పనిచేస్తుందనే అభిప్రాయం వ్యక్తం చేసారు. కేరెక్టరు నటి సాయి ప్రకర్ష, మంజులూరి లక్ష్మీపతి, శ్రీదేవి, రామలక్ష్మి ,నటుడు వంశీ, అసిస్టెంట్ డైరెక్టర్ గాజులపల్లి రాముడు తదితరులు పాల్గొన్నారు.

# తొలిరోజే మిర్చి యార్డ్ లో పర్యటించిన చైర్మన్ కుర్ర అప్పారావు

### - మిర్చి కొట్లు, యార్డులోని రహదారులు, గెస్ట్ హౌస్, బిల్ బుక్ ను పరిశీలన

- అవినీతికి ఆస్కారం ఇవ్వద్దని అధికారులకు సూచన
- రైతులకు వ్యాపారులకు అధికారులకు అందుబాటులో ఉంటానని హామీ



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా శుక్రవారం ప్రమాణ స్వీకారం అనంతరం శనివారం చైర్మన్ హోదాలో డిప్యూటీ చైర్మన్ మల్లిక, ఇతర డైరెక్టర్ లతో కలిసి మిర్చి యార్డునంత కలియతిరిగారు. యార్డులో అపరిశుభ్రంగా ఉన్న వాతావరణంలో చూసి నివ్వెర పోయారు. గెస్ట్ హౌస్ మొదలుకొని యార్డులో జరిగే మిర్చి కొనుగోళ్లు అమ్మగాలాలతోపాటు రైతులకు వ్యాపారులకు అందుతున్న అన్ని రకాల సౌకర్యాలను నిశితంగా పరిశీలించారు. మిర్చి యార్డులో జరిగే వ్యాపార కార్యకలాపాలను, ఇతర లావాదేవీలు, ధరల నిర్ణయం, రైతులకు చెల్లింపు విధానం, హమాలి కాటాలు ఇలా ప్రతి అంశాన్ని నవ్వుతూనే అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఒక లెక్క ఇక నుండి మరో లెక్క అంటూ తనదైన శైలిలో కుర్ర మార్కు వేసేందుకు తన వంతుగా ప్రయత్నం చేస్తానని మీడియాకు వెల్లడించారు. గతంలో చైర్మన్ లుగా చేసిన వారందరి అనుభవాలను అడిగి తెలుసుకోవడానికి ఎటువంటి సంకోచాలు లేవన్నారు. ప్రతి మనిషి నిత్య విద్యార్థిగా ఉన్నప్పుడే ఎక్కువ విషయాలు తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. తాను పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గ రైతుబిడ్డగా ఎదిగి ఒదిగి నరసరావుపేట, పెదకూరపాడు, గుంటూరు, పల్నాడు ఇలా రెండు జిల్లాలలోని రైతులతోనూ వ్యాపారులతోనూ తనకు సత్సంబంధాలు ఉన్నాయని వివరించారు. మిర్చి యార్డ్ సెక్రటరీ విధులను సమన్వయం చేసుకుంటూ తన భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని స్పష్టం చేశారు.

### కమిషన్ జోలికి ఫోను.. రైతు శ్రేయస్సుకే శ్రమిస్తాను..

తాను రైతుబిడ్డగా జీవితాన్ని ప్రారంభించి నేడు అనేక వ్యాపారాలలో రాణిస్తున్నానని, తన చిన్నప్పటినుండి రాజకీయాలను ఆకళింపు చేసుకున్న రాజకీయ కుటుంబం నుండి వచ్చానని స్పష్టం చేశారు. రాజకీయాలు చేయడం తనకు కొత్త కాదని, రాజకీయం చేస్తూనే రైతాంగ శ్రేయస్సు కై సమిస్తానని పేర్కొన్నారు. రైతుల కోసం రైతన్న అభివృద్ధి కోసం ఎంత దూరమైన ప్రయాణం చేస్తానని, తెలుగుదేశం పార్టీలో తనకు ఎంతోమంది శ్రేయోభిలాషులు ఉన్నారని, వారి సలహాలు, సూచనలతో అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని ఆత్మవిశ్వాసాన్ని వ్యక్తం చేశారు. గతంలో కొందరు కమిషన్ ల కోసం కక్కుర్తి పడ్డారని, రైతులను నట్టేట ముంచారనే విమర్శలు



ఉన్నాయని అటువంటి విమర్శలకు దూరంగా ఉంటానని వ్యాపారులకు రైతులకు మాట ఇస్తున్నానని చెప్పారు. తనకు తెలియకుండా జరిగే వాటి గురించి మాట్లాడలేనని, తనకు తెలిసి రైతును వేధించిన, నష్టం చేసిన, సరైన ధర ఇవ్వకపోయినా, మోసం చేసిన ఇట్టే పరిస్థితిలో ఊరుకునేది లేదన్నారు.

### అవినీతికి, అక్రమాలకు ఆస్కారం ఇవ్వను...

మిర్చి యార్డ్ లో మిర్చిని తెచ్చే రైతులు కష్టసుఖాలను ఓర్చి ఆరుకాలం కష్టించి మిర్చి పంటను చేతికొచ్చిన అనంతరం అమ్ముకోవడానికి మిర్చి యార్డుకు వస్తారని అటువంటి రైతులు దోపిడికి గురు కాకుండా తాను కఠిన నిర్ణయాలతో ముందుకు సాగుతానని మిర్చి యార్డ్ చైర్మన్ కుర్ర అప్పారావు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. మిర్చి యార్డులో అవినీతికి ఆస్కారం ఇవ్వమని, రైతులకు అందాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు ప్రతి ఒక్కరికి అందేలా అధికారులను సమనం చేసుకుంటూ ముందుకు సాగుతానని చెప్పడానికి సంతోషిస్తున్నాను అన్నారు. అవినీతి అక్రమాలు జరిగినట్లు తన దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే సంబంధిత అధికారుల పైన, వ్యాపారుల పైన కఠిన చర్యలతో ముందుకే వెళ్తానని చెప్పారు.

### రైతులకు,వ్యాపారులకు, అధికారులకు అందుబాటులో ఉంటా...

తెలుగుదేశం పార్టీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో పాటు కూటమినేతలు, అందునా మంత్రి లోకేష్ బాబు తన పట్ల ఎంతో నమ్మకం ఉంచి ఆసియా ఖండంలోని అతిపెద్ద మిర్చి యార్డులలో ఒకటైన గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాధ్యతలను తనకు అప్పగించడం పట్ల వారికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను నూటికి నూరు శాతం నెరవేర్చే విధంగా ఎల్లప్పుడూ రైతులకు వ్యాపారులకు అధికారులకు అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా పత్రికా ముఖంగా ప్రకటించారు. కష్టం వచ్చినవారు, మోసపోయిన వారు, అన్యాయానికి గురైన వారు నా అవసరం ఉన్నవారు ఎవరైనా సరే తను నేరుగా సంప్రదించవచ్చన్నారు. కొత్త పాలకవర్గంతో గుంటూరు మిర్చి యార్డ్ మరింత అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా మాటేస్తున్నాను అనే భరోసాని వ్యక్తం చేశారు.

# చట్ట సభలు ప్రజా సమస్యల చర్చా వేదిక

**- రాజకీయ లబ్ది కోసం వేదికగా చేసుకోవడం దుర్మార్గం - మంత్రి నాదెండ్ల**



**తెనాలి, మేజర్ న్యూస్ :** శాసనమండలి వేదికగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు ప్రవర్తించిన తీరు ప్రజాస్వామ్యానికి, ప్రజల మనోభావాలకు విరుద్ధమని రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ విమర్శించారు. శనివారం తెనాలిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ చట్టసభలు ప్రజల సమస్యలు, అభివృద్ధి, సంక్షేమంపై చర్చించే గౌరవనీయ వేదికలు కావాలన్నారు. రాజకీయ దురుద్దేశంతో మతాన్ని, భక్తుల భావోద్వేగాలను ఉపయోగించడం అత్యంత దురదృష్టకరమన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా, మతాల మధ్య చిచ్చులు పెట్టేలా వ్యవహరించడం సమాజంలో చీలికకు దారితీస్తుందని హెచ్చరించారు. భారత రాజ్యాంగం ప్రతి మతాన్ని సమానంగా గౌరవించాలనే స్ఫూర్తిని మనకు అందించిందని గుర్తుచేశారు. ఈ ఘటనపై జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీ, మరియు భారతీయ జనతా పార్టీ తరఫున తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశ చరిత్రలో చట్టసభల్లో ఇలాంటి ఘటనలకు దాఖలాలు లేవని పేర్కొన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మెప్పుకోసం దేవుణ్ణి రాజకీయాల్లోకి లాగడం ఖండనీయమని అన్నారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి పెట్టే విధంగా చట్టసభలను ఉపయోగించాలని సూచించారు. ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొన్న వారు బేషరతుగా క్షమాపణ చెప్పి ప్రజల కోసం అంకితభావంతో పనిచేయాలని కోరారు.

## ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది- మంత్రి నాదెండ్ల



**తెనాలి, మేజర్ న్యూస్ :** ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అండగా. ఇలుస్తున్నాడని రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. శనివారం తెనాలిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో 61 మంది లబ్ధిదారులకు రూ. 46.59 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం ప్రథమ ప్రాధాన్యతగా గుర్తించి వైద్య సేవలు అత్యవసరమైన పరిస్థితుల్లో వారి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదని చెప్పారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 483 మంది లబ్ధిదారులకు రూ. 5 కోట్లకు పైగా ఆర్థిక సాయం అందించినట్లు చెప్పారు. ప్రజల సంక్షేమం, ఆరోగ్యం, భద్రతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు ఉన్నారు.

# పరిశుభ్రతే ప్రగతి... ప్రజలకు కలెక్టర్ పిలుపు





**మేడికొండూరు, మేజర్ న్యూస్:** పరిశుభ్రమైన పరిసరాలే మన సంకల్పమని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు స్వర్ణ ఆంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మేడికొండూరు మండలం పేరిచర్లలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. "జీరో లిటర్ గవర్నెన్స్" థీమ్‌తో చేపట్టిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద మొక్కలు నాటారు. చెత్త ఊడ్చే కార్యక్రమంలో పాల్గొని, ఇంటింటా తడి--పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని ప్రజలకు సూచించారు. స్వచ్ఛ రథం, గ్రీన్ అంబాసిడర్లతో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ-వేస్ట్ కలెక్షన్ కౌంటర్‌ను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. సేంద్రీయ ఎరువు గుంటకు శంకుస్థాపన చేసి, ఉపాధి హామీ ద్వారా ఇంటింటా ఎరువు గుంటలు ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. పరిశుభ్రతతో ఆరోగ్యం మెరుగవుతుందని, ఆర్థిక భారం తగ్గుతుందని వివరించారు. పిల్లలు కూడా తల్లిదండ్రులకు చెత్త వేరు చేసే అలవాటు కల్పించాలని పిలుపునిచ్చారు. పారిశుధ్య కార్మికులకు కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. పేరిచర్ల గృహ లేఅవుట్ పరిశీలన పేరిచర్లలో నిర్మాణంలో ఉన్న గృహ లేఅవుట్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.మొత్తం 18,090 గృహాల్లో 9,600 అర్బన్ గృహాలుగా ఉన్నాయని తెలిపారు. పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భారీ వాహనాల రాకపోకలకు అనుగుణంగా రహదారులు అవసరమని లబ్ధిదారులు వినతిచేశారు. పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

## కాంగ్రెస్ ప్రతిచర్యకు బిజెపి సిద్ధంగా ఉండాలి



పొన్నూరు, మేజర్ న్యూస్ : గుంటూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పై దాడికి తెగబడిన బిజెపి పార్టీ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టబోయే ప్రతిచర్యలకు సిద్ధంగా ఉండాలని పొన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు అందే దిలీప్ అన్నారు. దేశ రాజధాని ఢిల్లీ లో అంతర్జాతీయ ఏఐ సమ్మిట్ లో పాలక బిజెపి ప్రభుత్వం భారత్ పరువును చైనా రోబో తో తీస్తున్న నేపథ్యంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బిజెపి కపట వైఖరిని నిరశిస్తూ చేపట్టిన కార్యక్రమానికి ప్రతిగా ఈరోజు బిజెపి నాయకులు చేపట్టిన దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ కార్యాలయాలపై బిజెపి చేసిన దాడుల నేపథ్యంలో పొన్నూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందే దిలీప్ మాట్లాడుతూ - 'దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కార్యాలయాలపై బిజెపి చేపట్టిన మూకదాడులు వారి ఉన్మాద వైఖరిని తెలియజేస్తున్నాయని అన్నారు. అదే పంథాలో మన రాష్ట్రంలో విజయవాడ లోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం మరియు గుంటూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ పై దాడులు జరిగాయని తెలిపారు. ఈరోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలపై దాడులకు తెగబడిన వారిలో బిజెపి భావజాలం కన్నా జంతు వైఖరి ప్రస్ఫుటమగా కనిపిస్తుందని, ఇటువంటి వారికి బిజెపి, ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్ లు కార్యక్షేత్రాలని, విచక్షణ జ్ఞానం మరిచి పశు వైఖరితో విరుచుకుపడే వారి తయారీ కర్మాగారం బిజెపి పార్టీ అని ఎద్దేవా చేసారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ వస్తున్న బిజెపి నేడు శాంతిభద్రతలను కూడా శాసించే స్థాయికి ఆ పార్టీ కార్యకర్తలను సన్నద్ధం చేసిందని విమర్శించారు. పార్టీలకతీతంగా ఈ అప్రజాస్వామిక దాడిని ఖండించాలన్న దిలీప్ బిజెపి ఈ దాడికి జవాబు చెప్పాలని డిమాండ్ చేసారు. లేని పక్షంలో ఈ దాడికి ప్రతిచర్యకు బిజెపి సిద్ధమవ్వాలని హెచ్చరించారు.

## ఘనంగా ఎల్ఐసి ఏజెంట్స్ 30 వ వార్షికోత్సవ వేడుకలు




**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** ఎల్ఐసి ఏజెంట్స్ 30వ వార్షికోత్సవ వేడుకలు స్థానికంగా ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి పులివర్తి సుబ్బారావు అధ్యక్షత వహించారు. 30 సంవత్సరాల పండుగ వేడుక గురించి ఎల్ఐసి ఐకమత్యమే లక్ష్యంగా పనిచేయాలని పులివర్తి సుబ్బారావు పేర్కొన్నారు. కార్యక్రమానికి ఆల్ ఇండియా లియాఫీ జనరల్ సెక్రెటరీ మార్కండేయులు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఏజెంట్ల సంక్షేమం అభివృద్ధి గురించి మార్కండేయులు మాట్లాడారు. ఎల్ఐసి భద్రతకు ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక గురించి వివరించారు. ఎల్ఐసి ఏజెంట్ ల కు గ్రూప్ ఇన్సూరెన్స్ ఎలా సాధించాలో తెలియజేశారు. ఏజెంట్లకు కమిషన్ పెంచాలని, గ్రాడ్యుటీ పది లక్షలకు పెంచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు తీర్మానాలను ఆమోదించారు. ఎల్ఐసి లియాఫీ గొప్పతనం గురించి వివరించారు. ఆల్ ఇండియా ట్రెజరర్ ఎంకే షా, మచిలీపట్నం డివిజన్ ట్రెజరర్ పసుమర్తి జగన్నాథం, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ పల్నాటి భావనారాయణ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో పులివర్తి సుబ్బారావు బ్రాంచ్ అభివృద్ధికి పాటు పడతానని హామీ ఇచ్చారు. జగదీష్ మాట్లాడుతూ పవిత్రమైన ఆశయంతో ఐక్యత విజయ పదం మార్గంలో లీఆఫీ నడవాలని తెలిపారు. ట్రజరర్ శ్రీనివాసరావు అందరికి స్వాగతం పలుకుతూ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఆల్ ఇండియా లియాఫీ జనరల్ సెక్రెటరీ బి మార్కండేయులు కు, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ పల్నాటి భావనారాయణకి, జి శ్రీనివాసరావు, వి వెంకటేశ్వరరావు, గుంటూరు పరిశుద్ధ రావు, పి కోటేశ్వరరావు షేక్ కాసిం వలి పులివర్తి సుబ్బారావు జగదీష్ గోవిందు శ్రీనివాసరావు సిహెచ్ వెంకటేశ్వరరావు తదితరులకు సన్మానం జరిగింది. సన్మాన గ్రహీతలకు పూలమాలలో వేసి శాలువాను కప్పి మెమొంటోలతో అభినందన వర్షం కురిపించారు. బ్రాంచ్ మేనేజర్ బి ఎం జే యు ఎస్ వి సురేష్ కు ఏజెంట్లు అందరూ కలిసి సత్కారం చేశారు. కార్యక్రమంలో భాగంగా లియాఫీ జిందాబాద్ ఏజెంట్ ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు .పెద్ద సంఖ్యలో ఏజెంట్లు మిత్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వ్యర్థాల రహిత జీవన విధానమె లక్ష్యం స్వర్ణాంధ్ర -స్వచ్ఛంద్ర కార్యక్రమములో దరువూరి



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** రోజువారీగా వ్యర్థాల రహిత జీవన విధానం,శుభ్రతను ప్రోత్సహించేందుకు (జీరో లిటర్ గవర్నెన్స్ ) స్వర్ణాంధ్ర -స్వచ్ఛంద్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని తెలుగుదేశం పార్టీ నరసరావుపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు దరువూరి నాగేశ్వరరావు అన్నారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద నుంచి పలు వీధిలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ లో సిబ్బంది పలు నినాదాలు చేశారు. నాయకులు దరువూరి మాట్లాడుతూ.. సమాజంలో చెత్త నిర్మూలన, నిర్వహణ ద్వారా పరిసరాలను శుభ్రంగా మార్చవచ్చు అన్నారు. ప్రతి మూడవ శనివారం స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, దీనికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతిస్తుందని చెప్పారు. పారిశుధ్యం మెరుగుపడితే ఆరోగ్యం మెరుగుపడుతుందని తద్వారా సంపన్నమైన ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్ రూపుదిద్దుకుంటుందన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజల ఆరోగ్యం కోసం అనేక చర్యలు తీసుకుంటుందని మున్సిపాలిటీ పరిధిలో కూడా స్వచ్ఛ సత్తెనపల్లి వైపు అడుగులు వేసేందుకు ప్రజల భాగస్వామ్యం అవసరమని నాగేశ్వరావు పేర్కొన్నారు. తాలూకా సెంటర్లో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆనంద్ కుమార్,సిబ్బంది పలువురు కూటమి నాయకులు తదితరులు ఉన్నారు.

## వరికపుడిశెల సాధన సమితి సభ్యుల నిరసన



**వినుకొండ మేజర్ న్యూస్:** వినుకొండ పట్టణంలో శనివారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరైన సందర్భంగా వరికపుడిశెల జల సాధన సమితి సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. హెలిప్యాడ్ నుండి ఎన్ఎస్‌పి కాలనీ గ్రౌండ్‌కు ప్రత్యేక బస్సులో ప్రయాణిస్తున్న ముఖ్యమంత్రిని మార్గమధ్యలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రైతు, గిరిజన, ప్రజా సంఘాల ప్రతినిధులు ఫ్లెక్సీలు, జెండాలతో అడ్డుకునే ప్రయత్నం చేశారు. పోలీసులు వెంటనే స్పందించి పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం సమితి, రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ, వరికపుడిశెల ప్రాజెక్టు పల్నాడు ప్రజల చిరకాల వాంఛగా పేర్కొన్నారు. 1996లో శంకుస్థాపన జరిగినప్పటికీ, ఇప్పటివరకు నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని విమర్శించారు. తాజా బడ్జెట్‌లో కూడా ప్రాజెక్టుకు నిధులు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 100 గ్రామాలకు తాగునీరు, లక్ష ఎకరాలకు సాగునీరు అందించే సామర్థ్యం ఉన్న ఈ ప్రాజెక్టు పనులను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు, రాష్ట్ర అధ్యక్షులు తోట ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

## 25న మండల సర్వసభ్య సమావేశం

**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 25న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో విష్ణు చిరంజీవి అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీపీ కొక్కెర అంజమ్మ అధ్యక్షతన నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి జడ్పిటిసి, ఎంపిటిసీలు, మండల కో ఆప్షన్ మెంబర్, సర్పంచులు, వివిధ శాఖ అధికారులు హాజరుకావాలని ఆయన అన్నారు. అధికారులు తమ శాఖకు సంబంధించి రికార్డులతో అందరూ తప్పకుండా హాజరు కావాలని ఆయన అన్నారు.

## మార్చి 14 న జరిగే లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి



**తెనాలి, మేజర్ న్యూస్ :** మార్చి 14వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడిదగిన క్రిమినల్ కేసులను పరిష్కరించుటకు సహాయ సహకారాలు అందించాలని రెండవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ పి రాజశేఖర్ పోలీసులను కోరారు. శనివారం కోర్టు హాలులో ఆయన పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. కక్షిదారులకు లోక్ అదాలత్ విశిష్టతను వివరించి కేసులు పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో పలువురు ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## శానిటరీ వర్కర్లకు యూనియన్ గుర్తింపు కార్డులు



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మెడికల్ శానిటరీ వర్కర్స్ యూనియన్ ( ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా వైద్యశాల శానిటరీ వర్కర్లకు ఏఐటియుసి పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కంబాల శ్రీనివాస్ గుర్తింపు కార్డులను శనివారం ప్రభుత్వ ఏరియా వైద్యశాల ఆవరణలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస పనికి కనీస వేతనం ఇవ్వాలని ప్రభుత్వ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ ) పట్టణ కార్యదర్శి వల్లెం లక్ష్మీ చెన్నకేశవరావు, యూనియన్ నాయకురాలు భారతి, భవాని, మార్తమ్మ, దేవి, చుక్కమ్మ, రత్నకుమారి, శేఖరు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకూరపాడు మండలంలో విస్తృతంగా విద్యుత్ విజిలెన్స్ దాడులు



**పెదకూరపాడు మేజర్ న్యూస్:** విద్యుత్ శాఖలో శనివారం విస్తృతంగా విజిలెన్స్ దాడులు నిర్వహించింది.సుమారు నాలుగు లక్షల మూడు వేల రూపాయల అపరాధ రుసుమును వసూలు చేశారు.మీటర్ ఉన్నా కూడా అక్రమంగా విద్యుత్ సౌర్యానికి పాల్పడ్డవారు ముగ్గురు పై 55 వేలు అపరాధ రుసుము వసూలు చేశారు. అనుమతి లోడు కంటే అదనంగా విద్యుత్ వాడుకున్న 58 మందికి 3 లక్షల 48 వేలుఅపరాధ రుసుము చేశామన్నారు.విద్యుత్ సౌర్యం సామాజిక నేరమని డి ఈ అన్నారు.ఈ కార్యక్రమంలో డి ఈ రవికుమార్,మల్లికార్జున ప్రసాద్, కోటేశ్వరరావు, ఏఈలు సతీష్ కుమార్, శివశంకర్, రవి కిరణ్, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రమ దినాలు.. డాక్టర్ జీవిత ప్రకాష్



**మాచవరం, మేజర్ న్యూస్ :** శ్రమ దినాల ఉపవాస ప్రార్థనలు మాచవరంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చిలో శనివారం నిర్వహించడం జరిగిందని పాస్టర్ డాక్టర్ జీవిత ప్రకాష్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో తెలుగు బాప్టిస్ట్ చర్చిల్లో లెంట్ డేస్ సందర్భంగా ఉపవాస ప్రార్థనలు ప్రతిరోజు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఉపవాస ప్రార్థనలో అనంతరం విందు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. క్రైస్తవుల పాటించి శ్రమ దినాలు ప్రస్తుతం కొనసాగుతున్నాయి. వీటిని తపస్ కాల గడియలు, ఉపవాస ప్రార్థనలు ఎలా రకరకాలుగా పిలుస్తారు. బుధవారం మొదలైన శ్రమ దినాలు 40 రోజులు పాటు జరుగుతాయని ఆయన అన్నారు. ఏప్రిల్ మూడో తేదీతో ముగుస్తాయని, ఆయన అన్నారు. మానవాళి కోసం క్రీస్తు సిలువ ను మోసుకుంటూ పడిన శ్రమలను విశ్వాసులు ధ్యానిస్తారు అని ఆయన అన్నారు. ఉపవాస ప్రార్థన అనంతరం ఇందులో విశ్వాసులు పాల్గొంటారు అని ఆయన అన్నారు.

## పాస్టర్లు సువార్తను విరివిగా ప్రజలకు ప్రకటించాలి

**- పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ పాముల పరంజ్యోతి**



**తెనాలి, మేజర్ న్యూస్ :** పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తెనాలి మాస సమావేశం అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ డాక్టర్ పినపాటి జాన్ పాల్ ఆధ్వర్యంలో మారిసుపేటలోని గ్రేస్ కాంపౌండ్ లో గల రాక్ గాస్పల్ చర్చిలో శనివారం నిర్వహించారు. సమావేశానికి అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ పాముల పరంజ్యోతి, అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ డాక్టర్ పినపాటి జాన్ పాల్, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ లు అతిథులుగా హాజరయ్యారు. సభలో అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ పాముల పరంజ్యోతి మాట్లాడుతూ నీ ముందు నడుచువాడు యెహోవా అనే వాక్యంపై సందేశం అందించారు. పాస్టర్లు ఐక్యతతో నిబద్ధతతో ముందుకు సాగాలని సూచించారు. అసోసియేషన్ నియమ నిబంధనలకు అనుగుణంగా నడుచుకునే పాస్టర్లకు అసోసియేషన్ అండగా ఉంటుందన్నారు. బిషప్ డాక్టర్ పినపాటి జాన్ పాల్ మాట్లాడుతూ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా అందరికీ సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. అవసరతంలో ఉన్న దైవ సేవకులకు ఆర్థిక చేయూత అందచే విధంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించుము అన్న యేసుప్రభువు మాట ప్రకారం అసోసియేషన్ లోని ప్రతి సభ్యుడికి సహాయ సహకారాలు అందించే విధంగా కృషి చేస్తామన్నారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ మాట్లాడుతూ పాస్టర్లు దేవుని సువార్త అందించటమే ప్రధాన లక్ష్యంగా ఉండాలని సూచించారు. దేవునిపై నమ్మకం ఉంచి దేవుని సేవ చేసే వారికి ప్రత్యేక ఆశీర్వాదాలు లభిస్తాయి అన్నారు. అసోసియేషన్ కార్యనిర్వాహక కార్యదర్శి రెవరెండ్ మల్లవరపు విజయ్ కుమార్ గత సమావేశపు జమ ఖర్చుల వివరాలను తెలియజేశారు. అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు కార్యక్రమాన్ని పర్యవేక్షించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పలువురు దైవ సేవకులు ప్రార్థనలు చేశారు. సమావేశానికి హాజరైన పాస్టర్లకు ధన్యవాదాలు తెలిపే కార్యక్రమాన్ని బిషప్ డాక్టర్ పినపాటి జాన్ పాల్ నిర్వహించగా, ప్రార్థన ఆశీర్వాదాలు అందించే కార్యక్రమాన్ని అన్నం ఆదాం నిర్వహించారు. ఆ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు విలియం కేరి, గద్దం జాన్ బాబు, షద్రక్, పాదిల ఏసోబు, శ్రీకాంత్, జె ప్రభుదాసు, చిలక జాన్ వరప్రసాదరావు, రజనీకాంత్, తదితరులు ఉన్నారు.

## ఆర్.వి.ఆర్ లో ఒలింపియాడ్ బహుమతుల ప్రదానోత్సవం



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** సాంకేతిక అభివృద్ధికి, ఆవిష్కరణలకు గణితం మూలాధారమని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.కన్నన్ పేర్కొన్నారు. ఏ.పి మాథెమాటిక్స్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్ బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం స్థానిక చౌడవరం లోని ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా వివిధ పాఠశాలలు, కళాశాలల నుండి ప్రతిభావంతులైన విద్యార్థులు, గణిత అధ్యాపకులు మరియు విద్యావేత్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆరు విభాగాలుగా నిర్వహించిన ఈ ఒలింపియాడ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ప్రథమ స్థానంలో నిలిచిన విజేతలకు గోల్డ్ మెడల్స్ మరియు ప్రశంసా పత్రాలు, ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి సిల్వర్ మెడల్స్ మరియు ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. అదేవిధంగా ప్రతి విభాగంలో టాప్ టెన్‌లో నిలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే గణితంపై ఆసక్తి పెంపొందించుకుంటే భవిష్యత్తులో శాస్త్ర, సాంకేతిక రంగాల్లో విశేష విజయాలు సాధించగలరని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. ఇటువంటి అకాడమిక్ కార్యక్రమాలు విద్యార్థుల్లో పోటీ భావనను పెంపొందించడమే కాకుండా ఉన్నత లక్ష్యాల సాధనకు ప్రేరణనిస్తాయని కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. గణిత విద్యార్థుల్లో తార్కిక ఆలోచన, విశ్లేషణాత్మక సామర్థ్యాలు మరియు పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించడమే ఈ పోటీల లక్ష్యమని అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. విజేతలను కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్, అకడమిక్ & ఆర్అండ్‌డీ డైరెక్టర్ డా. కె. రవీంద్ర, డైరెక్టర్ ఫైనాన్స్ & అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాసరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఆర్.ఈ.ఐ.ఎస్. జాయింట్ సెక్రటరీ ఉబేదుల్లా , ఏ.పి.పి.ఏం.టి. ప్రెసిడెంట్ ప్రొఫెసర్ ఎస్. శ్రీనాథ్, సెక్రటరీ అనిల్ నాయుడు, కళాశాల మాథెమాటిక్స్ & హ్యూమానిటీస్ విభాగాధిపతి ప్రొఫెసర్ డా. కే.ఎస్. బాలమురుగన్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో శనగ కొనుగోలు ప్రక్రియ ప్రారంభం

**- జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ**



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లాలో శనగ కొనుగోలు ప్రక్రియ ప్రారంభించినట్లు జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రబి - 2025 - 26లో శనగ సాగు చేసిన రైతులు అందరూ ఈ అవకాశంను ఉపయోగించుకోవాలని కోరారు. ప్రభుత్వం కనీస మద్దతు ధరగా రూ. 5,875/- ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో 9 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుండి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 13 మండలాల్లో సుమారు 16,600 హెక్టార్లలో శనగ పంట సాగు చేయగా, 45 వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉందని తెలిపారు.

జిల్లా రైతులు శనగ పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకు విక్రయించాలని విజ్ఞప్తి చేశారు.

### రైతులు పాటించవలసిన నియమాలు..

శనగ పంట సాగు చేసిన రైతులు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రంలో సి.యం యాప్ లో నమోదు చేసుకోవాలన్నారు. నమోదుకు సాగు చేసిన రైతే తప్పనిసరిగా రైతుసేవా కేంద్రంకు వెళ్లి తమ బయోమెట్రిక్ వేయవలసివుంటుందని తెలిపారు. నమోదు చేసిన రైతులకు ఉత్పత్తి పరిమాణం, తీసుకురావాల్సిన తేదీ, మోతాదు, కేంద్రం వివరాలు సంక్షిప్త సమాచారం ద్వారా రైతులకు తెలియజేయడం జరుగుతుందని చెప్పారు. సంక్షిప్త సమాచారం అందుకున్న రైతులు కేటాయించిన తేదీన సంబంధిత కొనుగోలు కేంద్రానికి పంటను తీసుకురావాలన్నారు. శనగ పంటను నూర్పిడి చేసి బాగా ఆరబెట్టి శుభ్రం చేయాలని సూచించారు. తేమ శాతం 14 శాతం లోపు ఉండేలా ఆరబెట్టాలని అన్నారు. ముందుగా ఖాళీ గోనె సంచులు ఇవ్వడం జరగదని తెలిపారు. రైతులు తమ సొంత గోనె సంచుల్లోనే పంటను తీసుకురావాలన్నారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న శనగలను తూకం వేసి, ఏపీ మార్క్ ఫెడ్ సరఫరా చేసిన కొత్త గోనె సంచుల్లో నింపడం జరుగుతుందని, రైతుల గోనె సంచులు రైతులకే తిరిగి ఇవ్వడం జరుగుతుందని వివరించారు. కొనుగోలు కేంద్రంలో లోడింగ్ వరకు అయ్యే ఖర్చును రైతులే భరించాలని స్పష్టం చేశారు. శనగ పంట ఇ క్రాప్ నమోదు అయి ఉండాలన్నారు. నమోదు చేసిన రైతుల నుండి మాత్రమే కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆధార్‌కు అనుసంధానమైన బ్యాంకు ఖాతా నంబర్ ఐ ఎఫ్ ఎస్ సి కోడ్‌తో, పట్టాదార్ పాస్‌బుక్, ఆధార్ కార్డ్ జిరాక్స్ ప్రతులు సమర్పించాలని పేర్కొన్నారు.

### శనగ కొనుగోలుకు నాణ్యత ప్రమాణాలు..

**అత్యధిక పరిమితి శాతం**

1.తేమ శాతం - 14 శాతం
2.ఇతర వ్యర్థ పదార్థాలు- 1 శాతం
3.ఇతర పంట గింజలు- 3 శాతం
4.దెబ్బతిన్న గింజలు- 3 శాతం
5.పాక్షికంగా దెబ్బతిన్న గింజలు-4 శాతం
6.రంగు మారిన / విరిగిన గింజలు -2 శాతం
7.పూర్తిగా తయారుకాని గింజలు - 6శాతం
8.పురుగుపట్టిన గింజలు - 4 శాతం

కొనుగోలు పూర్తయిన తరువాత డబ్బులు ఆధార్‌కు లింక్ చేసిన బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# త్రికోటేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి వాసంశెట్టి సతీష్

- మంత్రికి పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికిన ఎమ్మెల్యే, ఆలయ అధికారులు, అర్చకులు



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట లోని కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి దర్శించుకునేందుకు శనివారం రాష్ట్ర మంత్రివర్యులు వాసంశెట్టి సతీష్, ఎమ్మెల్యే పాల్గొని స్వామి వారిని దర్శించుకు న్నారు. కోటప్ప కొండలో మంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు వేద ఆశీర్వచనాలతో, పూర్ణకుంభ స్వాగతంతో ఘనంగా ఆహ్వానం పలికారు. ఆలయం యొక్క విశిష్టత, ఆనంద వల్లి అమ్మవారి చరిత్ర, గిరి ప్రదక్షణ ప్రాధాన్యం, ఇటీవల ఉపముఖ్యమంత్రి పర్యటన నాలుగు కోట్లతో నిర్మించిన రోడ్డు ప్రారంభం తదితర అంశాలను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిం దబాబు మంత్రికి వివరించారు. నియోజకవర్గం లో కార్మిక సంక్షేమం, ఈఎస్ఐ వైద్య సదుపా యాల బలోపేతం కోసం నిధుల మంజూరు చేయాలని మంత్రిని కోరారు. అనంతరం మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన కోటప్పకొండ తిరుణాళ్ళ ఘనవిజయం సాధించ డంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు కృషి విశేషమని ప్రశంసించారు. తిరుణాలకు నెలరోజుల ముందుగానే ఏర్పాట్లు ప్రారంభించి, ప్రతిరోజూ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ సూచనలు అందించిన ఎమ్మెల్యే నాయకత్వం లో శ్రీ త్రికోటేశ్వర స్వామి వార్షికోత్సవ మహోత్స వాలు విజయవంతంగా నిర్వహించరని మంత్రి తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించడంలో ఎమ్మెల్యే కీలక పాత్ర పోషించారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట ఉమ్మడి ఓటమినేతలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.



# తురకపాలెం చెరువులో ముసలి సంచారం భయాందోళనలో గ్రామస్తులు



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలం తురకపాలెం గ్రామంలోని చెరువులో గత కొద్ది రోజులుగా ముసలి సంచరిస్తుందని గ్రామస్తులు తెలిపారు.. చెరువు గట్టున మేతమేసి లోపలికి వెళ్లి మేకలు నీళ్లు తాగే సమయంలో ఈ ముసలి దాడి చేసి రెండు మేకల్ని తినేసిందని గొర్రెల కాపరులు తెలిపారు అలాగే ఈ చెరువులో నీటిని కూడా సమీప పొలాల వారు వాడుకుంటారు అయితే ఎవరూ లేని సమయంలో ఒక్కోసారి బయటకు వస్తుందని మళ్లీ అలికిడి కాగానే చెరువులోకి ముసలి వెళ్ళిపోతుందని వెంటనే ఫారెస్ట్ అధికారులు స్పందించి ఈ ముసలి బారి నుండి తమ గ్రామస్తులను కాపాడాలని తురకపాలెం గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# జిల్లా అభివృద్ధికి సూచనలు ఇవ్వండి జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్

- ఎమ్మెల్యేలను కోరిన జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా




**నరసరావు పేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట లోని స్థానిక కలెక్టరేట్ లోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అభి వృద్ధిపై ఎమ్మెల్యేలు, అధికారులతో ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ విప్ ఆంజనేయులు, ఎమ్మెల్యేలు భాష్యం ప్రవీణ్, ప్రత్తిపాటి పుల్లారావు, జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, చదలవాడ అరవింద బాబు, ఎస్పీ కృష్ణారావు, జాయింట్ కలెక్టర్ సంజనా సింహా, ఆర్డీవోలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి మాట్లాడుతూ తక్కువ వ్యయంతో, కేవలం విధాన పరమైన చర్యలు తీసుకోవడం ద్వారా ఎక్కువ ప్రభావం చూపే ఆలోచనలు తమ ముందుంచాలన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు పరిధిలో మెగా టూరిజం హబ్, కొండవీడు కోట అభివృద్ధి, పల్నాడు జిల్లాను పూర్ణోదయ పథకం పరిధిలోకి తీసుకురావడం, లింగంగుంట్ల భూముల సమస్య వంటి అంశాలను ఎమ్మెల్యేలు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.




# విజ్ఞాన్ నిరులలో సాంకేతిక సదస్సు

**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్:** విజ్ఞాన్ నిరులా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఫర్ ఉమెన్‌లో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో రేంజ్ ఆపరేషన్స్ ఫర్ లాంచ్ ఫెసిలిటీస్‌పై శనివారం సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాస్త్రవేత్త బీ వి సుబ్బారావు (ఇన్-స్పేస్ టెక్నికల్ సలహాదారు) హాజరయ్యారు. రాకెట్ లాంచ్ సదుపాయాలలో రేంజ్ ఆపరేషన్స్ వ్యవస్థల ప్రాముఖ్యతను విశదీకరించారు. లాంచ్ సమయంలో ట్రాకింగ్, టెలిమెట్రీ, భద్రతా నియంత్రణ, మార్గనిర్దేశం వంటి కీలక అంశాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగాన్ని వివరించారు. రాడార్ వ్యవస్థల ద్వారా రాకెట్ ప్రయాణాన్ని ఎలా గమనించి నియంత్రిస్తారో విద్యార్థులకు స్పష్టంగా తెలియజేశారు. అంతరిక్ష, రక్షణ, ఉపగ్రహ, వైర్లెస్ కమ్యూనికేషన్, రాడార్, నావిగేషన్ వంటి రంగాల్లో ఈ సి ఈ విద్యార్థులకు విస్తృత అవకాశాలు




ఉన్నాయని, ఆధునిక సాంకేతిక అభివృద్ధిలో ఈ.సి.ఈ పాత్ర అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. శాస్త్రవేత్తగా తన అనుభవాలను పంచుకుంటూ విద్యార్థులకు ప్రేరణాత్మక మార్గదర్శకత్వం అందించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. రాధిక అధ్యక్షత వహించగా, ఈసీఈ విభాగాధిపతి డా. జి. సంధ్య, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# వీధి కుక్కల దాడిలో గాయపడిన ఫణీంద్ర రెడ్డికి మెరుగైన వైద్యానికి చర్యలు

- వీధి కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు
- నగర కమిషనర్ కె.మయూర్ అశోక్



**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని నల్లచెరువులో శుక్రవారం రాత్రి వీధి కుక్కల దాడిలో గాయపడిన ఫణీంద్ర రెడ్డికి మెరుగైన వైద్యం అందేలా జిజిహెచ్ వైద్యులతో సమన్వయం చేసుకుంటూ, తన ఆరోగ్యం కుదుట పడే వరకు జిఎంసి సిఎంఓహెచ్, ఎంహెచ్‌ఓలు పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. బాలుడిపై వీధి కుక్కల దాటి ఘటన తెలియగానే తక్షణం స్పందించిన కమిషనర్ ప్రజారోగ్య అధికారులు, జిజిహెచ్ సూపరిండెంట్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నల్ల చెరువులో ఫణీంద్రరెడ్డి అనే బాలుడిపై వీధి కుక్కల దాడి దురదృష్టకరమని, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, ఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీనారాయణలు జిజిహెచ్ లో బాలుడు ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు తనకు తెలియచేయాలని ఆదేశించామన్నారు. జిజిహెచ్ సూపరిండెంట్ తో మాట్లాడి బాలునికి మెరుగైన వైద్యం అందించాలని, ప్రస్తుతానికి ఆరోగ్యం నిలకడగానే ఉందని తెలిపారన్నారు. నల్లచెరువు ప్రాంతంలోని వీధి కుక్కలకి యాంటి ర్యాబీస్ వ్యాక్సినేషన్ చేయించాలని వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ కి ఇచ్చిన ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఇప్పటికే నగరంలోని పొన్నూరు రోడ్ లో యాంటీ బర్త్ కంట్రోల్ (ఏబీసి) సెంటర్ నిర్మాణ పనులను వేగంగా చేపడుతున్నామని, ఈ నెలాఖరులోపు అందుబాటులోకి తెస్తామన్న తెలిపారు. ఏబీసి సెంటర్ అందుబాటులోకి రాగానే వార్డ్ ల వారీగా వీధి కుక్కలకి యాంటి బర్త్ కంట్రోల్ ఆపరేషన్ లు చేయడానికి ఏజన్సీని కూడా సిద్ధం చేసినట్లు, సదరు స్నేహ ఏజన్సీకి యానిమల్ బోర్డ్ ఆఫ్ ఇండియా నుండి ఏబీసి నిర్వహణకు అనుమతులు జారీ అయ్యాయని, వాటి మేరకు జిఎంసి నుండి వర్క్ ఆర్డర్ కూడా స్నేహ ఏజన్సీకు మంజూరు చేశామన్నారు. ఏజన్సీ ప్రతినిధులతో శనివారం అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి, ప్రతి రోజు 100 వీధి కుక్కలకు ఏబీసి చేసే లక్ష్యంతో తగిన డాక్టర్లు, సిబ్బందిని సిద్ధం చేసుకోవాలని ఆదేశించామని తెలిపారు. సుప్రీం కోర్ట్, హైకోర్ట్ ల ఆదేశాల మేరకు వీధి కుక్కలకు ఏఆర్వీ వ్యాక్సినేషన్, ఏబీసి చేసి, ఎక్కడ పట్టుకుంటే అదే ప్రాంతంలోనే వదలడం జరుగుతుందని తెలిపారు.

# ఆర్.టి.సి ఉద్యోగులు చేస్తున్న రిలేదీక్షలకు మద్దతు తెలిపిన సిపియం



**గుంటూరు మేజర్ న్యూస్ :** ఆర్.టి.సి గుంటూరు -2 డిపో తరలింపు, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జె.ఎ.సి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్షలకు సిపియం సంపూర్ణ మద్దతు తెలుపుతుందని, మీరు చేసే ఆందోళనలో అవసరమైతే భాగస్వామ్యం అవుతామని తెలిపిన సిపియం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ. నేడు గుంటూరు ఆర్.టి.సి బస్‌స్టాండ్ వద్ద రిలే దీక్షల శిభిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వై.నేతాజీ మాట్లాడుతూ గతంలో కూడా ఆర్.టి.సి పరిరక్షణ కోసం పెద్ద ఎత్తున ఆందోళన చేసి విజయం సాధించామన్నారు. నేడు పరోక్షపద్ధతుల్లో ఆర్.టి.సిని ప్రైవేటు పరం చేసే దానికి ప్రభుత్వం సన్నద్ధం అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల్లో భాగంగా నేడు ఎలక్ట్రసిటీ బస్‌ల నిర్వహణ, కొనగోలు ప్రైవేటు వారికి అప్పచెప్పి, వాటి నిర్వహణ కోసం డిపోలను ఖాళీ చేసి వారికి అప్పచెప్పాలని చూస్తున్నారన్నారు. ఎంతో విలువైన ఆర్.టి.సి ఆస్తులు అప్పనంగా ప్రైవేటు వ్యక్తలకు అప్పజెప్పుటమేనన్నారు. ఎలక్ట్రసిటీ బస్‌లు ప్రభుత్వ ఆధీనంలోనే నడపాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే సాధారణ ప్రజలు ప్రయాణించే బస్సులు సంఖ్య తగ్గుతుందని, దీని వల్ల ఉచిత ప్రయాణం స్కీమ్ చిన్నగా ఎత్తివేసే దానికి ప్రభుత్వ ఆలోచిస్తుందన్నారు. ఆర్.టి.సి డిపోలను ప్రైవేటు వ్యక్తలకు ఇవ్వటాన్ని, వీటివల్ల కలిగే ఇబ్బందులు, నష్టాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని, మీరు చేసే ఆందోళనలో అవసరమైతే పత్యక్షంగా అయినా పాల్గొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు బి.ముత్యాలరావు, వై.కృష్ణకాంత్; కె. శ్రీనివాస్, ఎ. కళ్యాణి, టి. శ్రీనివాస్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సకాలంలో భూమిశిస్తూ పనులు చెల్లించండి. తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు

**మాచవరం , మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని 9 రెవిన్యూ గ్రామాల పరిధిలోని రైతులు భూమిశిస్తూ సకాలంలో చెల్లించాలని మాచవరం మండలం తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు కోరారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని ఆయా గ్రామాల విఆర్వోలతో మరియు రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ మండలంలోని 9 రెవిన్యూ గ్రామ పరిధిలో సుమారు కోటి రూపాయలకు పైగా భూమిశిస్తూ వసూలు కావాల్సి ఉందన్నారు సంబంధిత గ్రామాల వీఆర్వోలు వీఆర్ఏలు భూమిశిస్తూ త్వరగా వసూలు చేయాలని వారిని ఆదేశించారు అలాగే భూమిశిస్తూ సకాలంలో చెల్లించి తమ రెవిన్యూ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కీర్తి సుధా స్రవంతి ఆర్ ఐ ఆయా గ్రామాల వీఆర్వోలు, విఆర్ఏలు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

